వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సెట్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 74 విశాఖపట్నం, 25 డిశెంబరు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఆపరేషన్ పరివర్తన్ ప్రారంభం - 240 కోట్ల విలువైన గంజాయి దగ్ధం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఆపరేషన్ ప్రవర్తన్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ నుండి అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన 1,93 384.5 గంజాయిని శనివారం అనకాపల్లి మండలం కోడూరులో పోలీసులు దగ్ధం చేశారు. దీని విలువ మార్కెట్లో 240 కోట్ల పైగా ఉంటుందని అంచనా అని తెలిపారు. హై లెవెల్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ విశాఖ పట్నం రేంజ్ డీఐజీ బి.హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ గంజాయి దగ్ధం కార్యక్రమం పోలీసులు నిర్వహించారు. ఆపరేషన్ పరివర్తన్ లో భాగంగా గిరిజనులు గంజాయి పంట సాగుచేయడం వల్ల వచ్చే దుష్ఫలితాలను అనర్ధాలను కళాజాత బృందాలతో గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నారు. గిరిజనలు



ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు వ్యవసాయ ఉద్యానవన శాఖ ఐటీడీఏ కలిసి పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కూరగాయలు వాణిజ్య పంటల విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు ప్రస్తుతం 650 ఎకరాల్లో గంజాయి సాగు జరుగుతున్నట్టు గుర్తించమన్నారు. మునుపటి సంవత్సరం 7500 ఎకరాలలో సాగు అయిన గంజాయి పంటను ఆపరేషన్ పరివర్తన్ లో భాగంగా గంజాయిని దగ్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. ఏవోబి ప్రాంతాల నుండి అక్రమంగా గంజాయి రవాలకు ఉపయోగపడే ముఖ్య ప్రాంతాలను జంక్షన్ లను గుర్తించి పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమిశాలి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అదనపు ఎస్పి జాయింట్ డైరెక్టర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు తుహిన్ సింహ, విజయ భాస్కర్ ఆదిరాజ్ సింగ్ రాణా, ఎస్పీలు మహేశ్వర్ రెడ్డి కొమ్మి ప్రతాప్ కిషోర్, సబ్ ఇంచార్జ్ డిప్యూటీ కమిషనర్ రామచంద్ర రావు, విశాఖ రేంజ్ పోలీస్ సబ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వం బాధ్యతగా భావిస్తోంది



**విజయనగరం:** రాష్ట్రంలో తొలివిడత నాడు - నేడు స్కూళ్లలో త్వరలో వాచ్ మెన్‌లను నియమించనున్నట్టు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ వెల్లడించారు. ఆయా పాఠశాలల్లో నాడు - నేడు కింద విలువైన పరికరాలు ఏర్పాటు చేస్తున్నామని, దీనితోపాటు ఇంటరాక్టివ్ విద్యాబోధన లో భాగంగా టివిలు కూడా ఏర్పాటు చేస్తున్నందున ఆయా పరికరాల భద్రతకోసం వాచ్‌మెన్లు నియమించనున్నట్టు మంత్రి పేర్కొన్నారు. వాచ్ మెన్‌ల నియామకానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఇప్పటికే అంగీకరించారని చెప్పారు. ఆయా స్కూళ్లలో పనిచేస్తున్న ఆయాల భర్తలకే వాచ్‌మెన్‌లుగా అవకాశం కల్పిస్తామని, ఆయాలు లేని పక్షంలో మాజీ సైనికులకు అవకాశం కల్పిస్తామన్నారు. విజయనగరం జిల్లా బొండపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం మెనూపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు గురువారం మెనూలో అందిస్తున్న సాంబారు సరిగా వండటం లేదని, అందువల్ల పిల్లలు భోజనం చేయలేకపోతున్నట్టు తల్లిదండ్రులు మంత్రికి వివరించారు. దీంతో గురువారం మెనూ మార్చే విషయం పరిశీలిస్తామన్నారు.

మన విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీకి నిలబడేలా వారిని రూపొందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ వారికి మంచి భవిష్యత్ అందించేందుకు తపన పడుతున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. దీనిలో భాగంగానే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారని పేర్కొన్నారు. కేవలం మన రాష్ట్రంతో పాటు దేశంలో ఒకటి రెండు రాష్ట్రాల్లో మాత్రమే ఈ తరహాలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారని చెప్పారు. రాష్ట్రంలో రూ.600 కోట్లతో 4.80 లక్షల మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్నామని చెప్పారు.

విద్యార్థులకు అందిస్తున్న ట్యాబ్‌లో 8,9 తరగతుల సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యాంశాలు ఆంగ్లంలో, తెలుగులో కూడా అందిస్తున్నట్టు చెప్పారు. ఇంటర్‌నెట్ లేనప్పటికీ ఆఫ్‌లైన్‌లో ట్యాబ్‌ను విద్యార్థులు సులువుగా వినియోగించేందుకు వీలుగా రూపొందించామన్నారు. విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లను ఇతర అవసరాలకు వినియోగించకుండా చూసేందుకు తగిన మార్పులు చేశామన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద ఎంత సమయం ట్యాబ్ వినియోగించిందీ, ఏయే పాఠ్యాంశాలు చదువుతున్నారో తెలుసుకొనేందుకు వీలుగా ట్యాబ్‌లో ఏర్పాట్లు చేశామన్నారు. ట్యాబ్‌లు ఏమైనా మరమ్మత్తులకు గురైతే మూడేళ్ల వరకు వాటిని మరమ్మత్తులు చేసి వాటిని వినియోగించేలా చేసే బాధ్యత ప్రభుత్వమే వహిస్తుందని మంత్రి తెలిపారు.

**నెలాఖరులోగా ట్యాబ్‌లు అందించాలి**

జిల్లాలో మంజూరైన ట్యాబ్‌లను ఈ నెలఖారులోగా 8వ తరగతి విద్యార్థులకు అందజేయాలని విద్యాశాఖ మంత్రి

(మిగతా 2లో)

## రూ. 787.02 కోట్లతో జిల్లాపరిషత్ అంచనా బడ్జెట్



**విజయనగరం:** అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. అన్ని శాఖలకు కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.767.89 కోట్ల ఖర్చుతో సవరణ బడ్జెట్‌కు, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 787.02 కోట్లతో అంచనా బడ్జెట్‌కు జిల్లా ప్రజాపరిషత్ ఆమోదం తెలిపింది. దీనిలో ప్రత్యేకంగా జిల్లా పరిషత్ ద్వారా చేసే ఖర్చులకు సంబంధించి రూ.13 కోట్ల, 30లక్షల, 79వేల, 860 ఖర్చుతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను ఆమోదించారు. అదేవిధంగా 34 మండల పరిషత్ బడ్జెట్‌లను కూడా ఈ సమావేశంలో ఆమోదించారు.

ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా పరిషత్ బడ్జెట్ సమావేశం, 1వ స్థాయి సంఘ సమావేశం జెడ్‌పి సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ముందుగా ఛైర్మెన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జెడ్‌పి బడ్జెట్ విశేషాలను వివరించారు. జిల్లా జనాభా ఆధారంగా

(మిగతా 2లో)

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి స్వాత్మానందేంద్ర ఆహ్వానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి శనివారం భోపాల్ వెళ్లారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివారాజ్ సింగ్ చౌహాన్‌ను ఆయన నివాసంలో కలిశారు. జనవరి 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పీఠం వార్షికోత్సవాలకు హాజరు కావాలని కోరారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికతో పాటు రాజశ్యామల అమ్మవారి ప్రసాదాన్ని అమ్మవారి అనుగ్రహం పొందాలని, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని అన్నారు. నర్మదా తీరంలో ఓంకారేశ్వర్ వద్ద కోట్లాది రూపాయల వ్యయంతో శంకరాచార్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు స్వాత్మానందేంద్ర స్వామికి సీఎం చౌహాన్ తెలిపారు. శంకర అద్వైత తత్వాన్ని వ్యాప్తి చేసేందుకు తమ ప్రభుత్వం

(మిగతా 2లో)

## రైతులపై వాలంటీర్ల పెత్తనం : చంద్రబాబు

బొబ్బిలిలో ఇదేం ఖర్మ రైతులకు పేరుతో టీడీపీ నిర్వహించిన రైతు సదస్సులో అధినేత చంద్రబాబు పాల్గొన్నారు. రైతుల పట్టాదారు పుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకని ఆయన ప్రశ్నించారు. రైతుల భూములు జగన్ జాగీరువి కావని, జగన్ ఓ సైకో.. సైకో పాలన వద్దు.. సైకిల్ పాలన రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. జగన్‌ను ప్రజలు శాశ్వతంగా ఇంటికి పంపిస్తారన్నారు. టీడీపీ హయాంలో ఉత్తరాంధ్రలో పలు ప్రాజెక్టులు చేపట్టామని, పోలవరాన్ని జగన్ ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందన్నారు. తాము అనేక వ్యవస్థలను ప్రక్షాళన చేశామని, పాత వ్యవస్థలను ఎప్పుడూ రద్దు చేయలేదని చంద్రబాబు గుర్తుచేశారు.

వాలంటీర్లు రైతులపై పెత్తనం చేస్తారా? అని చంద్రబాబు బొబ్బిలిలో ప్రశ్నించారు. ఆర్బీకేలను ఎందుకు పెట్టారని, రైతులకు గిట్టుబాటు ధరలు దక్కాయా? అని చంద్రబాబు అడిగారు.



సింగిల్ విండో విధానం ద్వారా రైతులకు కావాల్సినవి ఇచ్చామని, డ్వాక్రా సంఘాలను పంపించి కల్లాల వద్దే కొనుగోలు చేశామని గుర్తుచేశారు. భారతదేశానికి తిండి పెట్టిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, టీడీపీ హయాంలో రైతులకు 2014-2019 వరకు స్వర్ణయుగమని ఆయన పేర్కొన్నారు. ధరలు రాకపోతే రైతులను అన్ని విధాలా ఆదుకున్నామన్నారు. రైతుల పంటకు మొబైల్ ద్వారా నేరుగా అమ్ముకోవడానికి అవకాశమిచ్చామని, రైతు పండించే పంట నేరుగా వినియోగదారుడికి చేరేలా చేశామన్నారు.

జగన్ మీటింగ్‌లకు రాకపోతే పెన్షన్ కట్.. రేషన్ కట్.. చేస్తారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. జగన్‌కే అధికారాన్ని కట్ చేసే రోజు వచ్చిందన్నారు. రాష్ట్రంలో అందరికి అప్పులు, వేధింపులే మిగిలాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, 3 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చంద్రబాబు ఆరోపించారు. అప్పుల్లో ఏపీ నెంబర్ వన్.. ఆత్మహత్యల్లో నెంబర్ వన్.. ఇది జగన్‌మోహన్ రెడ్డి సాధించిన విజయమన్నారు. మోటర్లకు ఇప్పుడు జగన్ మీటర్లు పెడుతున్నాడని, ఎక్కడికక్కడ సైకో బ్యాచ్ తయారైందన్నారు.

జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు పతనావస్థలోకి

(మిగతా 2లో)

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:25డిసెంబర్ 2022
ఉదయం 10గంటల నుండి.
వేదిక: శ్రీ కామాక్షి పీఠం, కృష్ణా రావు వీధి
కూచిమంచి వారి అగ్రహారం
అమలాపురం, కోనసీమ జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన
విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమోనీ, విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి.రామారావు &
7013118088.ఆర్.వి.టి. సత్యనారాయణ
వైజాగ్ ఆఫీస్: 7382962196
8054841293 కె.వి.శర్మ

## (మొదటి పేజీ తరువాయిలు)

### విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వం బాధ్యతగా భావిస్తోంది

బొత్స సత్యనారాయణ ఆదేశించారు. ఆయా ట్యాబ్‌లలో కంటెంట్ లోడ్ చేసి విద్యార్థులకు అందించాలన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని డి.ఇ.ఓ.కు మంత్రి ఆదేశించారు.

నాడు - నేడు తొలివిడత పూర్తయిన పాఠశాలల్లో 6వ తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 1.50 లక్షల తరగతి గదుల్లో ఈ ప్యానల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

**భూహక్కు పత్రాల పంపిణీ ప్రారంభించిన మంత్రి బొత్స**

విజయనగరం డివిజనులో వై.ఎస్.ఆర్.జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమంలో భాగంగా సమగ్ర భూసర్వే పూర్తయిన గ్రామాల్లో భూహక్కు పత్రాల పంపిణీని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. బొండపల్లి మండలం చామల వలస గ్రామానికి చెందిన 19 మందికి భూహక్కు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావులేని విధంగా భూమిపై హక్కులను కల్పించే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి రాష్ట్రంలో సమగ్ర భూసర్వే నిర్వహించడానికి చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.

జిల్లాలో ఫించను భరోసా కింద కొత్తగా 9వేల మందికి ఫించను మంజూరు చేశామన్నారు. వచ్చే జనవరి నుంచి కొత్తగా మంజూరైన వారికి ఫించను మొత్తాలు అందిస్తామన్నారు. వచ్చే జనవరి నుంచి నెలవారి ఫించను మొత్తంగా రూ.2750 అందజేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి, స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎం.ఎల్.సి. పెన్మత్స సురేష్‌బాబు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, డి.ఇ.ఓ. లింగేశ్వర రెడ్డి, సమగ్రశిక్ష పి.ఓ. స్వామినాయుడు, బొండపల్లి ఎంపిపి చల్లా చంద్రం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు, ఏఎంసి చైర్మన్ ముత్యాల నాయుడు, ఎంపిడిఓ వేదవతి, తహశీల్దార్ శ్రీనివాస మిత్రా తదితరులు పాల్గొన్నారు.

**కామన్వెల్త్ స్వర్ణపతక విజేత అనిల్‌కు సత్కారం**

బొండపల్లి మండలం చామలవలస గ్రామానికి చెందిన పవర్ లిఫ్టర్ బోదంకి అనిల్ కుమార్ ఇటీవల న్యూజిలాండ్ లో ముగిసిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని నాలుగు స్వర్ణాలు గెలుచుకున్న సందర్భంగా మంత్రి ఆ క్రీడాకారుడిని శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థులంతా అనిల్‌ను స్ఫూర్తిగా తీసుకొని తమకు ఆసక్తి వున్న రంగాల్లో రాణించాలని సూచించారు. అనిల్ రానున్న రోజుల్లో ప్రపంచ స్థాయిలో రాణించేందుకు మరిన్ని వసతులను కల్పించే విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు.

### రూ. 787.02 కోట్లతో జిల్లాపరిషత్ అంచనా బడ్జెట్

ప్రభుత్వం నిధులను కేటాయించడం జరుగుతుందని చెప్పారు. జెడ్‌పి బడ్జెట్ నుంచి ఎస్‌సిల సంక్షేమం కోసం 15 శాతం, ఎస్‌టిలకు 6 శాతం, స్త్రీ శిశు సంక్షేమానికి 15 శాతం, అభివృద్ధి పనులకు 23 శాతం, గ్రామీణ మంచినీటి సరఫరాకు 12 శాతం, కార్యాలయ నిర్వహణకు 15 శాతం, వివిధ శాఖల కార్యకలాపాలకు 10 శాతం ఆగంతక ఖర్చులకు 4 శాతం నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కల్యాణమస్తు, జలజీవన్ మిషన్ పనులపై సమీక్షించారు. త్వరగా టెండర్లు పిలిచి, జెజెఎం పనులను పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వైఎస్‌ఆర్ కల్యాణమస్తు పథకానికి విస్తృత ప్రచారం చేయాలని సభ్యులకు చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

జెడ్‌పి డిప్యూటీ సిఈఓ కె.రాజ్‌కుమార్ బడ్జెట్ స్వరూపాన్ని సభకు వివరించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, జెడ్‌పిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి స్వాత్మానందేంద్ర ఆహ్వానం

కృషి చేస్తోందని వివరించారు. స్వాత్మానందేంద్ర స్వామిని సంప్రదాయబద్ధంగా ఆహ్వానించి శంకరుల చిత్రపటాన్ని బహుకరించారు. స్వామి వెంట భారతీయ జనతా పార్టీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మురళీధరరావు ఉన్నారు.

### రైతులపై వాలంటీర్ల పెత్తనం : చంద్రబాబు

వచ్చాయని చంద్రబాబు విమర్శించారు. జగన్ పాలనపై అందరూ ఆగ్రహంతో ఉన్నారని, బొబ్బిలి కోట అదిరిపోయింది.. జనమంతా రోడ్లపైకి వచ్చారని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

### అధికారిక లాంఛనాలతో.. కైకాల అంత్యక్రియలు పూర్తి



విలక్షణ నటుడు కైకాల సత్యనారాయణ అంత్యక్రియలు పూర్తయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం కైకాలను అధికారిక లాంఛనాలతో సగౌరవంగా సాగనంపింది. కైకాల అంతిమ సంస్కారాలను ఆయన పెద్దకొడుకు లక్ష్మీనారాయణ నిర్వహించారు. హైదరాబాదు, జూబ్లీహిల్స్ లోని మహాప్రస్థానంలో రాజకీయ నేతలు, అభిమానులు కైకాల సత్యనారాయణకు కన్నీటి వీడ్కోలు పలికారు.

అంతకుముందు ఫిల్మ్‌నగర్‌లోని కైకాల నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర జరిగింది. పూలతో అలంకరించిన వాహనంలో ఆయన పార్థివదేహంతో యాత్రగా మహాప్రస్థానానికి సాగారు. కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు రథం వెంట అంతిమ యాత్రలో పాల్గొన్నారు. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సినీ నటుడు చిరంజీవి, సినీ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో కైకాల అభిమానులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

# ఆంధ్రప్రదేశ్ లో మరోసారి కాపు చిచ్చు!

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లో మరోసారి కాపు చిచ్చు రగిలే అవకాశం ఉంది. రిజర్వేషన్ల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ ఎంపీ కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి వెంకట హరిరామ జోగయ్య లేఖ రాశారు. గతంలో చంద్రబాబు హయాంలో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రయత్నించారని కానీ ఇప్పటి ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదని విమర్శించారు. ఈ విషయంలో ఈ నెలాఖరు వరకు అనుకూల నిర్ణయం తీసుకోవాలని లేకుంటే నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. ఏపీలో మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్న వేళ కాపు రిజర్వేషన్ల అంశం తెరపైకి రావడంపై తీవ్ర చర్చ సాగుతోంది. అయితే ప్రభుత్వం మాత్రం ఈ విషయంపై న్యాయ పరమైన చిక్కులు ఉన్నాయన్నారు. మరోవైపు కాపులు బీసీలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అందుకు సరైన నిర్ణయం తీసుకుంటామని చెబుతోంది.ఏపీ రాజకీయాల్లో కాపు ఓటర్లు కీలకం. 15 శాతం ఓటు బ్యాంకు వారిదే ఉంది. అత్యధిక కాపులు ఉన్న పశ్చిమగోదావరి జిల్లాలో 2019లో వైసీపీకి 34 సీట్లు వచ్చాయి. అందుకు ఆయన వారికి ఇచ్చిన హామీలే కారణమని తెలుస్తోంది. దీంతో కాపులను అక్కున చేర్చుకునేందుకు మిగతా రాజకీయ పార్టీలు సైతం వారికి అనుకూల హామీలు ఇస్తున్నాయి. కానీ ఏ పార్టీ రిజర్వేషన్ల అంశం తేల్చడం లేదని కాపులు ఆరోపిస్తున్నారు. కాపులకు రిజర్వేషన్లపై ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కాపులకు న్యాయం చేయాలని భావించిన అప్పటి సీఎం చంద్రబాబు 2017లో ఈ వర్గానికి 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోద నిర్ణయం తీసుకున్నారు. అయితే సుప్రీం కోర్టు ఈ నిర్ణయానికి అడ్డుకట్ట వేసింది.అంతకుముందు కాపులకు రకరకాల హామీలు ఇచ్చిన వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చాక ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మరో ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజాగా హరిరామ జోగయ్య రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం సంచలనంగా మారింది. కాపులకు రిజర్వేషన్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ వారికి సరైన న్యాయం చేయాలని పట్టుబడు తున్నారు. అంతేకాకుండా ఈనెల 31 లోగా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని డెడ్ లైన్ విధించారు. దీంతో కాపుల్లో మరోసారి రిజర్వేషన్ అంశం రగిల్చిన ట్లయింది. కాపు రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీలో ఇప్పటికే చాలా వాదనలు జరిగాయి. ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయమేంటి..? అని ప్రతిపక్షాలు ప్రశ్నించగా.. జగన్ సమాధానం ఇచ్చారు. 2014లో తాము అధికారంలోకి వస్తే కాపులను బీసీల్లో చేరుస్తామని టీడీపీ మెనిఫెస్టోలో పెట్టిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక మంజునాథ కమిషన్ వేసిందని కానీ అందులో చైర్మన్ సంతకం లేదని గుర్తు చేశారు. ఆ తరువాత కేంద్ర తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో కాపులకు 5 శాతం కేటాయిస్తూ నిర్ణయం తీసు కుందన్నారు. కానీ ఈ విషయం న్యాయ పరమైన చిక్కులు ఎదుర్కొంటుందని చెప్పారు. ఇప్పుడు కాపులు తమను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారని అందుకు ప్రయత్నిస్తున్నామని జగన్ క్లారిటీ ఇచ్చారు.

ఈ విషయంపై పార్లమెంట్ లో బీజేపీ సభ్యులు జీవీఎల్ నరసింహా కేంద్రాన్ని ప్రశ్నించారు. కాపులకు రిజర్వేషన్ల అంశం చెల్లుబాటు అవుతుందా..? అని అడిగారు. అందుకు కేంద్రం సమాధానం ఇచ్చింది. కాపు రిజర్వేషన్లపై కేంద్రం ఆమోదం అవసరం లేదని రాష్ట్రప్రభుత్వమే సరైన నిర్ణయం తీసుకోవాలని క్లారిటీ ఇచ్చింది. దీంతో ఈ బాధ్యత జగన్ పై పడింది. కాపులను అక్కున చేర్చుకునేందుకు ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన జనసేన అధినేత పవన్ తో కలిసి వెళ్తున్నారు. ఇంతలో మాజీ ఎంపీ హరిరామ జోగయ్య ప్రభుత్వానికి రాసిన లేఖ కలకలం రేపింది. దీంతో ఇప్పుడు సీఎం జగన్ కాపు రిజర్వేషన్లపై ఎటువంటి నిర్ణయం తీసుకుంటారోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఖోఖో పోటీలకు డైట్ విద్యార్థిని ఎంపిక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనవరి 23 నుంచి 26 వరకు బెంగళూరు ఏలియన్స్ యూనివర్సిటీలో జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయాల ఖో ఖో పోటీలకు స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని బి అలేఖ్య ఎంపికైంది. నెల 23 డిసెంబర్ 2022 తేదీన విజయనగరం జె యెన్ టి యూ జివి లో జరిగిన ఖో ఖో అంతర ఇంజనీరింగ్ కాలేజీ ల సెలెక్షన్స్ లో విశాఖపట్నం ,విజయనగరం ,శ్రీకాకుళం జిల్లాల నుంచి సుమారు 80 మంది క్రీడాకారిణిలు పాల్గొన్నారు. జె యెన్ టి యూ జివి ఖో ఖో సెలెక్షన్స్‌లో డైట్ కళాశాల విద్యార్థిని బి . టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న అలేఖ్య ఈ ఖో ఖో పోటీలకు ఎంపిక అయిందని డైట్ కళాశాల ఫిసికల్ డైరెక్టర్ బి శ్రీనివాస రావు తెలిపారు. ఈ పోటీలకు తమ విద్యార్థిని ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా నర్సింహం, వైస్ ప్రిన్సిపల్ ఆర్ వైకుంతరావు, బోధన మరియు బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.

## మండల వినియోగదారుల సంఘాలు ఏర్పాటు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వినియోగదారుల కమిషన్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలనీ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ఏపీఅధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు తాజా సమాచారంతో హెల్ప్ డస్క్ సమర్ధవంతంగా పనిచేయాలి. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కేంద్రంలోనే కమిషన్లు ఉండకుండా కేసుల విచారణకు సర్క్యూట్ బెంచ్లు నిర్వహించాలి. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో విశాఖపట్నంలోనే ఉన్న రెండు వినియోగదారులు కమిషన్లలో ఒక దానిని అనకాపల్లి లేదా అల్లూరి సీతారామరాజు జిల్లాకు తరలించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'వినియోగదారుల కమిషన్లలో కేసులను సమర్ధవంతంగా పరిష్కరించడం' ప్రచారాంశాన్ని ఏడాదంతా ప్రజలకు అవగాహన కల్పించాలి. కొత్త వినియోగదారుల రక్షణ చట్టం -2019పై అన్ని వర్గాల ప్రజలకు విస్తృతంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో రూ.10 లక్షలకు పైబడి వినియోగ దారుల సంక్షేమ నిధి ఉండి కూడా వినియోగించలేదు. ఈ నిధులు దుర్వినియోగం అయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్షణం మండల వినియోగదారుల సమాచార కేంద్రాలు ఏర్పాటు కావాలనీ వెంకటరమణ అన్నారు.

## షాహి ఈద్గా స్థలాన్ని సర్వే చేయాలి

**లక్నో:** చారిత్రాత్మక రామ జన్మభూమి- బాబ్రీ మసీదు వివాదం సమసిపోయింది. అయోధ్యలో నిర్మించిన బాబ్రీ మసీదు స్థలం రామ జన్మభూమి ట్రస్ట్‌కే చెందుతుందంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కౌంటర్, రివ్యూ పిటీషన్లు దాఖలైనప్పటికీ- అది పెద్దగా ప్రభావాన్ని చూపలేదు. అదే సమయంలో సుప్రీంకోర్టు ఆదేశాలు వెలువడిన నేపథ్యంలో- అయోధ్య రామ మందిర నిర్మాణం సైతం జోరుగా సాగుతోంది.

ఇక తాజాగా- కృష్ణ జన్మభూమి అంశం తెర మీదికి వచ్చింది. ఉత్తర ప్రదేశ్‌లోని మథురలో శ్రీ కృష్ణ పరమాత్ముడు జన్మించిన స్థలంలో షాహి ఈద్గా మసీదు నిర్మితమైందంటూ పలు పిటీషన్లు దాఖలయ్యాయి. వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదులో శివలింగాన్ని గుర్తించినట్లే షాహి ఈద్గా పునాదుల కింద కృష్ణ జన్మభూమి ఉందనేది ఆ పిటీషన్ల సారాంశం. దీనిపై సర్వే చేయాలంటూ పిటీషనర్లు మథుర జిల్లా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

హిందూ సేన జాతీయ అధ్యక్షుడు విష్ణు గుప్తా, ఉపాధ్యక్షుడు సుర్జిత్ సింగ్ యాదవ్ ఈ నెల 8వ తేదీన ఈ పిటీషన్లను దాఖలు చేశారు. పిటీషనర్ల తరఫున సీనియర్ అడ్వొకేట్ శైలేష్ దూబే ఈ కేసును వాదిస్తోన్నారు.

షాహి ఈద్గా స్థలాన్ని సర్వే చేయాలంటూ ఆదేశించింది. జనవరి 2వ తేదీ తరువాత సర్వే చేపట్టాలని సూచించింది. అదే నెల 20వ తేదీ నాటికి సర్వే నివేదికలను తమకు అందజేయాలని పేర్కొంది. ఈ మేరకు మథుర న్యాయస్థానం- పురావస్తు శాఖ అధికారులకు ఈ ఆదేశాలను జారీ చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీగా వాయిదా వేసింది.

1669-70లో మధ్యకాలంలో శ్రీకృష్ణుడు జన్మించిన స్థలంలో అప్పటి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఈ షాహి ఈద్గాను నిర్మించారని విష్ణు గుప్తా తన పిటీషన్‌లో పేర్కొన్నారు. 13.37 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన షాహి ఈద్గా స్థలంలో ఇదివరకు కాట్రా కేశవ్ దేవ్ ఆలయం ఉండేదని చెప్పారు. 1968లో శ్రీకృష్ణ జన్మస్థాన సేవా సంఘ్, షాహి ఈద్గా మధ్య జరిగిన ఒప్పందాన్ని చట్టవిరుద్ధమని పేర్కొంటూ దీన్ని రద్దు చేయాలని విష్ణు గుప్తా డిమాండ్ చేశారు.

## జనవరి 8న సీపోర్ట్స్ ఆధ్వర్యంలో మారథాన్

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వచ్చే జనవరి 8వ తేదీన కాకినాడ సీపోర్ట్స్ మారథాన్ 5వ ఎడిషన్ కార్యక్రమం జరుగుతుందని దీన్ని అందరూ విజయవంతం చేయాలని కాకినాడ రన్నర్స్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సుధా కేశవరాజు తెలిపారు. సుమారు ఐదేళ్ళ కాలం నుంచి ఈ మారథాన్ను నిర్వహిస్తున్నామని, ఈ మారథాన్లో శిశు, బాల్య క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ రన్నర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం జిఆర్టి గ్రాండ్ హెూటల్లో విలేకరులతో సమావేశం నిర్వహించి ఈ మారథాన్ గురించి వివరించారు. ఆధునిక కాలంలో యాంత్రికంగా సాగే జీవితాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు పరుగు అనేది చాలా ముఖ్యమని సుధ తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి కాకినాడ సీపోర్ట్ సీఓఓ ఎం మురళీధర్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఐదవ ఎడిషన్ ఐదు కేటగిరీలో జనవరి 8వ తేదీన కాకినాడ ఎన్టీఆర్ బీచ్ పార్క్ వద్ద నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రెడ్క్రాస్ చైర్మన్ వైడి రామారావు, నేచురల్ శ్రీనివాస్, జిఆర్టి జిఎం రాజేష్ అల్లూరి, డాక్టర్ రామకృష్ణ, స్పాన్సర్లు తదితరులు పాల్గొన్నారు. కోవిడ్ నిబంధనలు పాటించాలని వారు సూచించారు అనంతరం ఈ కార్యక్రమంనకు సంబంధించిన నాలుగు రకాల టీ షర్టులను ఆవిష్కరించారు.

### పంచాంగం

ఆదివారం 25-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం

| | |
|---|---|
| తిథి | : శు. విదియ ఉ. 08.25 త. తదియ |
| నక్షత్రం | : ఉత్తరాషాఢ సా. 07.23 |
| వర్జ్యం | : రా. 10.56 ల 12.21 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.


సెల్ : 9440537607


## నేటి నుండి ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం అంశంలో కేంద్రం వెనక్కి తగ్గని నేపథ్యం లో విశాఖ ఉక్కు ను కాపాడుకోవాలని ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం స్థానిక గ్రామాలలో, నిర్వాసిత కాలనీల్లో ప్రజా చైతన్య పాద యాత్ర నేటి నుండి ప్రారంభం కానున్నదిఅని ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రజలను చైతన్య పరచాలని ఉక్కు ఐ ఎన్ టి యు సి రథ సారథి మరియు జాతీయ కార్యదర్శ మంత్రి రాజశేఖర్ శనివారం పిలుపునిచ్చారు. .స్టీల్ ఐఎన్టియుసి అధ్యక్షులు నీరుకోండ రామచంద్ర రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి మంత్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా శనివారం సెంట్రల్ స్టోర్స్ కూడలి ఐ ఎన్ టి యు సి పాయింట్ వద్ద సమావేశం లో మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో లో ప్రజా చైతన్య పాద యాత్ర కు సమాయత్తం అవుతున్నామని తెలిపారు. ఈ ఒక్కరని కలుపుకుంటూ ఉక్కు నిర్వాసిత కాలనీల్లో, స్థానిక గ్రామాలలో ప్రతి ఒక్కరినీ మేలు కొలిపే విధంగా అందరినీ కలుపుకుంటూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త, ఉక్కు కార్మికులు , కాంట్రాక్ట్ కార్మికులు, ఉక్కు నిర్వాసిత ప్రజలు చేయి చేయి కలిపి ఐక్యంగా కలిసి రావాలని కోరారు. తద్వారా ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్ళి కేంద్రానికి గట్టి హెచ్చరిక చేయడానికి అవకాశం ఏర్పడుతుంది అని తెలియపరచరు. నడుపూరు మహాత్మా గాంధీ పార్క్ నుండి ప్రజా చైతన్య పాద యాత్ర మొదలవుతుంది అని అన్ని కాలనీల్లో పర్యటించి ప్రజల్ని ఉద్యమంలో భాగం చేసేటంత వరకు ఈ ప్రజా యాత్ర ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు మనిషి కాకాని వర్ధంతి. (డిసెంబర్ 25)



సమైక్యాంధ్ర సారథి, స్వాతంత్ర్య పోరాట సమరయోధుడూ కాకాని వెంకటరత్నం తుదిశ్వాస వరకూ సమైక్యాంధ్ర ఉద్యమం కోసమే పోరాడారు. వీరు 1900 సంవత్సరం, ఆగస్టు 3వ తేదీన కృష్ణా జిల్లా, వుయ్యూరు మండలం ఆకునూరు గ్రామంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. వీరు 1924లో రాజకీయ ప్రవేశం చేసి కాంగ్రెస్ పార్టీ తరఫున పనిచేశారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని రెండేళ్లు జైలు శిక్ష అనుభవించారు. వీరు 1934 నుండి 1937 వరకూ ఆకునూరు గ్రామ పంచాయతీ సర్పంచిగా వ్యవహరించారు. 1937-40లలో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అనంతరం వీరు ఆంధ్రప్రదేశ్ శాసన సభకు 4 పర్యాయాలు ఎన్నికయ్యారు. 1941-42లో యుద్ధ వ్యతిరేక ప్రచారం చేశారు. వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. ఫలితంగా 1942-1945 సంవత్సరాల మధ్య వెల్లూరు, తంజావూరు కారాగారాలలో శిక్షను అనుభవించారు. 1952-53లో ఆంధ్రప్రదేశ్ పీ.సీ.సీ అధ్యక్షులుగా పనిచేశారు. 1959-66ల మధ్య వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా పనిచేశారు. అటు పిమ్మట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డిల వద్ద వ్యవసాయ, పశుపోషక, పాలసేకరణ శాఖకు మంత్రిగా పనిచేశారు . 1972లో జరిగిన జై ఆంధ్ర ఉద్యమంలో వీరు కీలకంగా వ్యవహరించి మంత్రిపదవికి రాజీనామా చేశారు. వీరు 1972, డిసెంబరు 25న గుండెపోటుతో మరణించారు. విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద వీరి విగ్రహం నెలకొల్పారు. కృష్ణా జిల్లాలోని నందిగామలోని కాలేజీకి వీరి గౌరవార్థం కె.వి.ఆర్ (కాకాని వెంకటరత్నం) కాలేజీ అనే పేరుతో పిలుస్తున్నారు. ప్రజలు వీరిని "ఉక్కు కాకాని" అని పిలిచేవారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

# విశాఖ సమాచారమ్

ఆదివారం 25-12-2022


## ఒమిక్రాన్ బిఎఫ్7 - చైనా వేరియంట్

ఒమిక్రాన్ బిఎఫ్7 యొక్క ఆర్0 12-18.. అంటే ఒక మనిషికి ఇది వస్తే అది 18 మందికి అంటిస్తాడు.. ఫాస్టుగా వ్యాపిస్తాది..

మ్యుటేషన్సు ఏవి వచ్చినా అది బ్రతకడానికి, వ్యాప్తి చెందేకే వైరసు తన రూపం మార్చుకుంటాది,, అంతే కాని మనుషులను చంపేది కాదు.. ఇది జలుబు లక్షణాలు తక్కువగా రావడం వలన అది వచ్చింది అని తెలిసే లోపే వేరేవాళ్ళకు వ్యాప్తి అవుతుంది.

ఆర్‌టిపిసిఆర్ టెస్ట్ చేయడం వలన తక్కువగా కనుగొనబడుతుంది.. ఫాల్సు నెగటివ్ లు ఎక్కువగా ఉన్నాయట., కావున అందరికీ టెస్టులు, ట్రేసింగ్, కంటైన్మెంటు లాంటి పాత పద్ధతుల వలన పెద్ద ఉపయోగం ఉండదు..

ఒమిక్రాన్ మాదిరిగానే జలుబు, దగ్గు, వళ్ళు నొప్పులు, తుమ్ములు తక్కువగా వస్తాయి,., కడుపునొప్పి, వీపులో నొప్పి, భేదులు వైరస్ మనలో ప్రవేశించినపుడు రావచ్చు,,కాకపోతే ఆయాసం వస్తే ఊపిరితిత్తులు అఫెక్టయి నప్పుడే తెలుస్తుంది,. చాలా కొద్దిమందికి ఊపిరితిత్తులు కు న్యుమోనియా వస్తుంది.. అపుడు ఆసుపత్రి లకు చేరడం మంచిది.

ఇమ్యూనిటీ తక్కువ గా ఉండేవారు, వృద్ధులు, పిల్లలు, క్యాన్సర్ పేషంటులు, గుండెజబ్బులు, డయాలసిస్ పేషెంట్లు, స్టెరాయిడ్సు వాడేవారు జాగ్రత్తగా ఉండాలి. వీరే టార్గెట్ ఆ వైరస్ కు,, మరణాలు శాతం తక్కువగా ఉన్నా వీరిలో సంభవించవచ్చు.

కాకపోతే మన దేశంలో 70% ఒమిక్రాను తో అఫెక్టయ్యారు,, 80% దాకా రెండు డోసులు వ్యాక్సిన్, కొందరు 3 డోసులు వ్యాక్సిన్ వేసుకున్నారు.. కావున ఆ ఒమిక్రాన్ బిఎఫ్7 వచ్చినా తక్కువ లక్షణాలతో అలా వచ్చీ వచ్చినట్లు తగిలి పోతుంది. రిస్కు ఫాక్టరులు ఉన్నవాళ్ళు జాగ్రత్తగా ఉండవలసి యుం టుంది. మరలా వ్యాక్సిన్ బూస్టర్ వేసు కోవాలా లేదా అనేది మన దేశంలో వ్యాప్తి, వ్యాధి ప్రోగ్రెస్ పట్టి ప్రభుత్వం తెలుపుతుంది.

కాకపోతే ప్రభుత్వము కూడా జీనోమ్ సీక్వెన్సు ల్యాబులున్నాయి కావున ఏ వేరియంటు ఎలా పోతుందో, ఏ రాష్ట్రాలలో ఏ వేరియంటు పోతోందో, ఈ సారి మ్యాపింగ్ చేసే అవకాశం ఉంది.. ఆ స్ప్రెడ్ ను బట్టి మన ఆక్షన్ మార్చాల్సి వస్తుంది.

దీనిని అడ్డుకోవాలంటే మాస్కు, సోషల్ డిస్టెన్సు, శానిటైజర్ పనికి వస్తుంది. కాకపోతే ఆ ఆర్‌టిపిసిఆర్ టెస్టులు, కాంటక్టు ట్రేసింగు, కంటైన్ మెంటు, లాక్డౌన్ లు అనవసరం... దీని బదులు రివర్సు ఐసోలేషన్ అనగా రిస్కు ఫాక్టర్సు వాళ్ళని జాగ్రత్త పరచడం, బూస్టరు వేయడం, పై శ్రద్ధపెడితే మరణాల సంఖ్యపై పెద్ద ప్రభావం చూపకుండా చేయచ్చు.

మన 300 కిట్ మొదట పని చేస్తుంది,. ఆయాసమొచ్చి వైరల్ న్యుమోనియా వస్తే మాత్రం ఆసుపత్రి లలో చేరాల్సి వస్తాది.. ప్రభుత్వము ఐసియు బెడ్సు, వెంటిలేటరు సదుపాయం పైన కాన్సన్ట్రేషన్ చేయాలి. ఆక్సిజన్, ఐసియు సదుపాయాలను పెంచు కోవాలి. అంతేకాని క్యాంపుల వలన పెద్ద ఫలితం ఉండదు.

మీడియా కూడా ఎన్ని కేసులు రోజు వచ్చాయి అనే దానికి ప్రాముఖ్యత ఇవ్వరాదు. ప్రభుత్వములు అంతే,.. ఫార్మాటు ఛేంజ్ చేయాలి. ఎంతమంది ఆసుపత్రి లలో క్రిటికల్ గా చేరారు.. మరణాలెన్ని.. పర్సెంటేజ్ ఎంత అని తెలపాలి. లేకుంటే జనాలు పానిక్ అయిపోతారు. ఇది కూడా 90% ప్రజలకు ఏమి చేయదు.. భయపడడం అనవసరం.

గుంపులుగా తిరగకపోవడం, మాస్కు లు వాడడం ముఖ్యం.

డెల్టా కంటే ఫాస్టుగా స్ప్రెడ్, మరణాలలో లీస్టు అదే ఒమిక్రాన్ బిఎఫ్7 ప్రత్యేకత.

## ఆక్సిజన్ నిల్వలు సరిచూసుకోండి-చైనా నుంచి వస్తే టెస్టులే



దేశవ్యాప్తంగా చైనా వైరస్ ఒమిక్రాన్ బీఎఫ్ 7 ముప్పుపెరుగుతోంది.ఇప్పటికే దేశంలో వందలాది మంది చైనా నుంచి ఈ వైరస్ ను తెచ్చి ఉంటారని భావిస్తున్న కేంద్రం.. రాష్ట్రాల్ని అప్రమత్తం చేస్తోంది. ఇందులో భాగంగా నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు అలర్ట్ లు పంపుతోంది. ఇవాళ కూడా ఆరు పాయింట్లతో కూడిన అలర్ట్ ను కేంద్రం రాష్ట్రాలకు పంపింది.

కేంద్రం రాష్ట్రాలకు పంపిన తాజా అలర్ట్ లో ఆక్సిజన్ నిల్వలు సరిచూసుకోవాలని సూచించింది. కరోనా రెండో వేవ్ సమయంలో ఆక్సిజన్ అందక వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వాలు ఈసారి కూడా ఆక్సిజన్ నిల్వలు ఉంచుకోవాలని కేంద్రం ఆదేశించింది. అలాగే చైనా నుంచి వచ్చే ప్రతీ ఒక్కరికీ కరోనా టెస్టుల తప్పనిసరి చేయాలని కేంద్రం కోరింది. చైనా నుంచి వచ్చే ప్రయాణికుల్ని ముందుగా క్వారంటైన్ కు పంపాలని, అక్కడ తప్పనిసరిగా కోవిడ్ టెస్టులు చేయాలని సూచించింది.

దేశంలో కోవిడ్ కేసులు ప్రస్తుతానికి తక్కువగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో తలెత్తే ఎలాంటి సవాళ్లను అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆరోగ్యశాఖ రాష్ట్రాల్ని కోరింది. ఈ వైద్య మౌలిక సదుపాయాల నిర్వహణచాలా ముఖ్యమైనదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి మనోహర్ అగ్నాని రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొన్నారు. మెడికల్ ఆక్సిజన్ నిర్వహణపై చేసిన సూచనలో PSA ప్లాంట్‌లను పూర్తిగా పని చేసేలా ఉంచాలని, వాటిని తనిఖీ చేయడానికి సాధారణ మాక్ డ్రిల్‌లు చేయాలని కోరింది.


**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**ఇ- వేలం నోటీస్ నెం. : బిజెడ్‌ఎ-11-2022-23, తేది : 23-12-2022**

PUB/1147

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు పద్దెనిమిది సంవత్సరములు వయస్సు పై బడిన భారత జాతీయుల నుండి మరియు కంపెనీలు/ఫరమ్‌ల నుండి క్యాటరింగ్, అడ్వర్టైజింగ్, మిస్లేనియస్ స్టాటిక్ సర్వీసులు, పే అండ్ యూజ్ కాంట్రాక్టులు మరియు డివిజన్ మొత్తంపై ఎస్‌ఎల్‌ఆర్ కాంట్రాక్టులు ఈ- వేలం ద్వారా ప్రధానం చేసేందుకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వేలం షెడ్యూలు సవివరంగా దిగువ ఈయబడినది. ఐఆర్‌ఈపీఎస్ వెబ్‌సైట్ ద్వారా వేలం నందు ఒసగబడు ఆస్తుల వివరములను తెలుసుకొనవచ్చును.

| కాంట్రాక్టు తరహా | వేలం యందు ప్రధానం చేయనున్న లాట్‌ల సంఖ్య | వేలం షెడ్యూల్ తేది మరియు తెరచు సమయం |
|---|---|---|
| కేటరింగ్ | విజయవాడ డివిజన్ యందు స్పెషల్ మైనర్ యూనిట్లు 09 స్టేషన్ల వద్ద ఈ-అవార్డు ప్రధానం చేయుట. | 05-01-2023 గం. 11.00లకు |
| అడ్వర్‌టైజింగ్ | విజయవాడ, సామర్లకోట, కాకినాడ టౌన్, రాజమండ్రి, ఏలూరు, తెనాలి, ఒంగోలు, గూడూరు, భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ల యందలి వెయిటింగ్ హాల్స్ నందు డిజిటల్ స్క్రీన్‌లు అమర్చుట, పని చేయించుట మరియు నిర్వహించుట. | 05-01-2023 గం. 14.00లకు |
| మిస్లేనియస్ స్టాటిక్ సర్వీసులు | విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద ఉంచబడిన ఖాళీ కంపార్ట్‌మెంటుల యందు కోచ్ రెస్టారెంట్‌లు ఏర్పాటు చేయుట. | 05-01-2023 గం. 15.00లకు |
| | రాజమండ్రి రైల్వే స్టేషన్ వద్ద ఉంచబడిన ఖాళీ కంపార్ట్‌మెంటుల యందు కోచ్ రెస్టారెంట్‌లు ఏర్పాటు చేయుట. | 05-01-2023 గం. 15.10లకు |
| | విజయవాడ పార్సిల్ ఆఫీస్ వద్ద గృహ వినియోగ వస్తువులు ప్యాకింగ్, అన్ ప్యాకింగ్ చేయుట. | 05-01-2023 గం. 15.20లకు |
| పే అండ్ యూజ్ కాంట్రాక్టులు | విజయవాడ డివిజన్ యందలి గూడూరు మరియు తెనాలి రైల్వే స్టేషన్ల క్లోక్‌రూమ్ నడుపుట మరియు నిర్వహించుట. | 06-01-2023 గం. 11.00లకు |
| ఎస్‌ఎల్‌ఆర్ లీజింగ్ | Train No.12743 (FSLR1)<br>Train No.12744 (FSLR1)<br>Train No.12787 (FSLR1, RSLR1),<br>Train No.17206 (FSLR1, RSLR1)<br>Train No.22702 (FSLR1)<br>Train No.17221 (FSLR1)<br>Train No.17211 (FSLR1)<br>Train No.17231 (FSLR1, RSLR1)<br>Train No.12709(FSLR-1, FSLR-2,RSLR-2 | 06-01-2023 గం. 14.30లకు |
| ఎస్‌ఎల్‌ఆర్ లీజింగ్ | Train No.12711 (FSLR2, RSLR1),<br>Train No.12713 (FSLR1, FSLR2, RSLR1),<br>Train No.12718 (FSLR1, FSLR2)<br>Train No.12749 (FSLR1, RSLR1),<br>Train No.17225 (FSLR1, FSLR2, RSLR1),<br>Train No.17219 (FSLR1, RSLR1), | 07-01-2023 గం. 10.30లకు |
| ఎస్‌ఎల్‌ఆర్ లీజింగ్ | Train No.12755 (FSLR1, FSLR2, RSLR1),<br>Train No.17247 (FSLR1, FSLR2, RSLR1),<br>Train No.17330 (FSLR1, FSLR2, RSLR1),<br>Train No.17210 (FSLR1, FSLR2, RSLR1),<br>Train No.17644 (FSLR1, FSLR2, RSLR1) | 09-01-2023 గం. 11.00లకు |
| ఎస్‌ఎల్‌ఆర్ లీజింగ్ | Train No.17250 (FSLR1, FSLR2, RSLR1),<br>Train No.12795 (FSLR1),<br>Train No.12078 (FSLR1)<br>Train No.17282 (FSLR1, FSLR2, RSLR1)<br>Train No.17215 (FSLR1)<br>Train No.17255 (FSLR1, FSLR2, RSLR1)<br>Train No.17208 (FSLR1, RSLR1), | 10-01-2023 గం. 11.00లకు |
| పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు | కొవ్వూరు, తరిగొప్పుల, గోదావరి, అత్తిలి, రాజమండ్రి, కావలి, భీమవరం జంక్షన్ & కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ల వద్ద. | 09-01-2023 గం. 14.00లకు |

1. ఈ-వేలం యందు పాల్గొను బిడ్డరు డిజిటల్ సిగ్నేచర్‌ను పొందియుండుట బాధ్యతగా భావించవలెను.
2. ఐఆర్‌ఈపీఎస్ నందలి ఈ-వేలం లీజింగ్ మాడ్యుల్‌తో అనుసంధానం అయ్యేలా బిడ్డరు ఎస్‌బీఐలో కరెంట్ అకౌంట్ కలిగి ఉండవలెను.
3. ఈ-వేలం యందు పాల్గొనుటకు వన్‌టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. తద్వారా భారతీయ రైల్వేల యొక్క ఏ డివిజన్ యందు ఈ-వేలంలో పాల్గొనుటకు ఎటువంటి భౌగోళిక ఆటంకములు ఉండవు.
4. పైన తెలుపబడిన ఈ-వేలం తేదీలలోని టైమ్ స్లాట్లు (www.ireps.gov.in) ఐఆర్‌ఈపీఎస్ దరఖాస్తు నందలి ఈ-వేలం లీజింగ్ మాడ్యుల్ యందు కలవు. దయచేసి వాటిని గమనించి తదనుగుణంగా వేలంలో పాల్గొనవలెను.

ఐఆర్‌ఈపీఎస్ పోర్టల్ ద్వారా ఈ-వేలం యందు ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటికి రైల్వే అధికార వర్గం ఎటువంటి బాధ్యత వహించదు. బిడ్డర్లు ఐఆర్‌ఈపీఎస్ (www.ireps.gov.in) లో చూపబడిన దరఖాస్తు నందలి హోం పేజి బార్ యందు ఎడమ వైపు నేవిగేషన్ బార్‌లో లెర్నింగ్ సెంటర్ లింక్ ద్వారా పూర్తిగా వివరములు తెలుసుకొని మరియు అర్థం చేసుకొని ఈ-వేలం విధానం తెలుసుకొని పాల్గొనవలెను.

A1522 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ


## కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశాలు మేరకు అనకాపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్, ఎన్టీఆర్ స్టేడియం ప్రాంతాల్లోఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాజీ శాసనసభ్యులు అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ తో కొద్దిసేపు మాట్లాడారు.అనంతరము కూరగాయల మార్కెట్ లో తిరిగి కూరగాయల రైతులు, వర్తకులు, మహిళలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైకాపా నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వం వలనే రాష్ట్రానికీ ఈ ఖర్మ పట్టిందని అన్నారు. ప్రతీ ఒక్కరు వైకాపా ప్రభుత్వ చేస్తున్న అవినీతికి వ్యతిరేకంగా కలిసి పోరాడేందుకు 9261292612 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డేడ జోగి నాయుడు, అర్బన్ జిల్లా కార్యదర్శ పోలారపు త్రినాధ్, రాష్ట్ర SC సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, సిమ్మిటి రామకృష్ణ, ఆళ్ల జగన్, కాండ్రెగుల చిన్నా, ఆకుల నానాజీ, పీలా శ్రీనివాసరావు, కొణతాల నూకి నాయుడు, భాను చంద్ర అఖిల్, కొణతాల బాలా, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డైట్ లో ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి నందు ఈ రోజు క్రిస్మస్ వేడుకలను ఘనం గా నిర్వ్యాహించారు .కళాశాల విద్యార్థులు క్రిస్మస్ ట్రీ ను మరియు క్రీస్తు జననాన్ని తెలుపుతూ విద్యార్థులు రూపొందించిన కళాకృతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి .క్రీస్తు జ్ఞానాన్ని ఉద్దేశిస్తూ విద్యార్థులు పలు గీతాలు ఆలపించారు .శాంతా క్లాస్ వేషధారణ ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .కళాశాల చైర్మన్ శ్రీ దాడి రత్నాకర్ గారు క్రిస్మస్ కేక్ ని కట్ చేసి కార్యక్రమమును ప్రారంభించారు డైట్ లిటరరీ & కల్చరల్ క్లబ్ విద్యార్థులు క్రిస్మస్ అలంకరణను ఏర్పాట్లను చేసి పండుగ వాతావరణం కలిగించారు .ఈ సందర్భముగా .చైర్మన్ గారు మాట్లాడుతూ క్రిస్మస్ యొక్క విశిష్టతను తెలుపుతూ విద్యార్థులకు ,బోధనా మరియు బోధనేతర సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు,డీన్ అడ్మిన్ డాక్టర్ కె ఎస్ ఈశ్వర రావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .డైట్ లిటరరీ అండ్ కల్చరల్ క్లబ్ విద్యార్థులు క్రిస్మస్ అలంకరణను ఏర్పాట్లను చేసి పండుగ వాతావరణం కలిగించారు .

## ఏపీలో ప్రతి రైతు కుటుంబంపై రూ. 2.45 లక్షల అప్పు: కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్



రైతుల రుణ భారంలో దేశంలోనే ఏపీ అగ్ర స్థానంలో ఉంది. ప్రతి రైతు కుటుంబంపై తలసరి రుణ భారం రూ. 2,45,554 అప్పు ఉందని కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ రాజ్యసభలో ప్రకటించారు. జాతీయ స్థాయిలో తలసరి అప్పు రూ. 74,121 ఉందని చెప్పారు. రెండు, మూడు స్థానాల్లో కేరళ, పంజాబ్ ఉండగా... రూ. 1,52,113 తలసరి అప్పుతో తెలంగాణ ఐదో స్థానంలో ఉందని వెల్లడించారు. తలసరి రుణ భారం రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో ఏపీ, కేరళ, పంజాబ్ ఉన్నాయి. జాతీయ సగటు కంటే ఏపీ అప్పు మూడు రెట్లు, తెలంగాణ అప్పు రెండు రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం.


2008-09లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ చేసిందని ఆ తర్వాత మళ్లీ ఎప్పుడూ చేయలేదని తోమర్ తెలిపారు. అయితే రైతులపై రుణ భారాన్ని తగ్గించేందుకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా రూ. 6 వేలు అందిస్తున్నామని చెప్పారు. మరోవైపు సగటు రుణ భారం రూ. లక్షకు పైగా ఉన్న రాష్ట్రాలు ఎనిమిది ఉండగా ఆ జాబితాలో దక్షిణాదిలోని నాలుగు రాష్ట్రాలు ఉండటం గమనార్హం.

## కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు తక్షణమే ప్రకటించాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సామాజికంగా,ఆర్థికంగా, వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సొంత జాబితాలను తయారు చేసుకోవచ్చని కేంద్ర సామాజిక న్యాయం సాధికారిత శాఖ సహాయం మంత్రి ప్రతిమ భౌమిక్ రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు శనివారం ఉదయం అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2019లో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో చేసిన చట్టం చట్టబద్ధమేనని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగాలు, విద్యాసంస్థల, ప్రవేశాల్లో ఏ కులానికైనా ఓ బి సి రిజర్వేషన్ కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉందని కేంద్రం స్పష్టం చేసిందని నాగ జగదీష్ తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కాపులకు కల్పించిన 5% రిజర్వేషన్లు రద్దు చేశారని దీని మూలంగా ఈ 4 సంవత్సరాల కాలంలో కాపులకు తీరని అన్యాయం చేశారని,2021లో చేసిన 105 వ రాజ్యాంగ సవరణ ప్రకారం సామాజిక, ఆర్థికంగా, వెనుకబడి తరగతులకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సొంత జాబితాలను తయారు చేసుకోవచ్చని మరోపక్క రాజ్యాంగ సవరణ చట్టం 2019 ద్వారా ఆ రాష్ట్ర ప్రభుత్వం వెనుక బడిన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించవచ్చని కాబట్టి రాష్ట్ర జాబితాలో ఉన్న కాపులకు రిజర్వేషన్లు కల్పించవచ్చని కేంద్ర స్పష్టంగా చెప్పిందని నాగ జగదీష్ అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వైసీపీ కాపులను మోసం చేసిందని ఎన్నికల ప్రచార సభలో కాపులను మభ్యపెట్టి విష ప్రచారం చేశారని మేము అధికారులకు వస్తే తెలుగుదేశం ప్రభుత్వం కంటే ప్రతి సంవత్సరం రెండు వేల కోట్లు కాపు కార్పొరేషన్ కేటాయిస్తామని ఐదు సంవత్సరాలు కాలంలో 10 వేలు కోట్లు కేటాయించి కాపులు ప్రయోజనాలు కాపాడుతామని చెప్పిన జగన్ రెడ్డి కాపులకు మొండి చేయి చూపారని నాగ జగదీష్ జగన్ రెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. కాపులను బీసీల్లో చేర్చే ఉద్దేశమే లేదని సుప్రీంకోర్టు తీర్పును బూచి ని చూపిస్తూ తెలుగుదేశం కల్పించిన 5 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి జగన్ రెడ్డికి మనసు అంగీకరించడం లేదని బీసీలపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని వాస్తవానికి బీసీలు రిజర్వేషన్లు స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఏ విధంగా తగ్గించారో చూస్తూనే ఉన్నామని రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు తుంగలో తొక్కి బీసీలకు రావలసిన పదవులను రెడ్లు కి ఇచ్చుకున్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లు ప్రకారం సామాజిక, ఆర్థికంగా, వెనుకబడిన కాపులకు తెలుగుదేశం ప్రభుత్వంలో కల్పించిన 5 శాతం రిజర్వేషన్లు తక్షణమే ప్రకటించాలని నాగ జగదీష్ వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యా విధానంపై మండిపడ్డ కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విద్యాశాఖలో ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు ఆధారంగా ఉపాధ్యాయులు బోధన నిర్వహించగా ఇప్పుడు బైజూస్ కంటెంట్ తో ప్రశ్న పత్రాలు ఇస్తామని విద్యాశాఖ ప్రకటించడం గందరగోళానికి తావిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు ఘాటుగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా జనవరి 2 నుండి 10వ తేదీ వరకు సమ్మేటివ్ వన్ పరీక్షలు నిర్వహించనున్నారని ఇందుకు సంబంధించి తొమ్మిది లక్షల ప్రశ్న పత్రాలు ముందుగానే ముద్రించారని ఇప్పుడు బైజూస్ కంటెంట్ తో ప్రశ్న పత్రాలు ఇవ్వనుండడంతో ఆ ప్రశ్న పత్రాలు వాటికి పెట్టిన 40 లక్షల ఖర్చు వృథా అవుతుందని వెంకటరావు ప్రభుత్వం పై మండిపడ్డారు.మరోవైపు బైజూస్ కంటెంట్ ప్రశ్న పత్రాలు ముద్రించి ఇస్తారా? లేక ట్యాబ్ లో పరీక్షలు నిర్వహించాలా? అనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని కానీ ప్రైవేటు బడుల్లో ముందుగా ముద్రించిన ప్రశ్న పత్రాలతోటే పరీక్షలు నిర్వహిస్తారని ఎనిమిదో తరగతి వరకు విద్యార్థులకు ట్యాబ్ లు ఈనెల 21 నుండి ప్రారంభించరని ఈ నెలాఖరి వరకు పంపిణీ కార్యక్రమం ఉంటుండగా బైజూస్ కంటెంట్ పై సాధన చేయకుండానే దాని ఆధారంగా పరీక్షలు నిర్వహించడానికి అధికారుల సిద్ధం అవడంపై అనేక విమర్శలకు తావుస్తున్నారని వెంకటరావు అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు చెప్పే బోధనకు బైజూస్ కంటెంట్ వీడియో పాఠాలకు కొంత వ్యత్యాసం ఉంటుందని ట్యాబ్ లో బైజూస్ కంటెంట్ ఆధారంగా ప్రశ్నలు ఉంటాయని ఇప్పుడు వీటినే ఎస్ఏ వన్ పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైందని దీనివల్ల విద్యార్థులు ఉపాధ్యాయులలో గందరగోళం నెలకొందని అవగాహన లేని విద్యాశాఖ మంత్రి ఉండటం వల్ల ఈ పరిస్థితి దాపరిచిందని అనవసరంగా ప్రజాధనం 40 లక్షలు వృధా అయిందని వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. విద్యార్థులకు ఇప్పటివరకు ట్యాబ్ వినియోగమే తెలియదని వాటిపై ముందుగా విద్యార్థులకు సంపూర్ణమైన అవగాహన కల్పించిన తర్వాత ఎన్ని ప్రయోగాలు చేసిన విద్యార్థుల అవగాహన చేసుకుంటారని ఎటువంటి ప్రయోగాలు చేయకుండానే విద్యార్థులకు బైజూస్ పరీక్షలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని వెంకటరావు వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# ఘనంగా వినియోగదారుల దినోత్సవం




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక భాస్కర ఉన్నత పాఠశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని శని వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సరఫరాల అధికారి కేవీఎల్ఎన్ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారుడే రారాజని ఆయన పేర్కొన్నారు. వినియోగం కొరకు కొనుగోలు చేసే ప్రతి వస్తువు బిల్లును పొందాలని ఆయన సూచించారు. వినియోగదారులకు అనేక హక్కులు ఉన్నాయని వాటిని స్పష్టంగా గమనించి వినియోగించుకోవాలని చెప్పారు. వినియోగదారులు మోసపోకుండా ప్రభుత్వం వినియోగదారుల చట్టాన్ని 1986లో తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వినియోగదారుల కమీషన్ ను జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. విక్రయ సంస్థలు, తయారీ, సేవా సంస్థల మోసాలను కమీషన్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం పొందవచ్చని ఆయన సూచించారు. మోసాలకు పాల్పడే వారిపై శిక్ష ఉంటుందని, వినియోగదారులకు తగిన నష్టపరిహారం అందుతుందని ఆయన చెప్పారు. 2019 వినియోగదారుల చట్టంలో ఇ కామర్స్ లావాదేవీలను చట్టం పరిధిలోకి తీసుకువచ్చారని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, డ్రగ్ కంట్రోల్ అధికారి ఏ.లావణ్య, ఆహార తనిఖీ అధికారి పి. వెంకట రమణ, లీగల్ మెట్రాలజి తనిఖీ అధికారి కె.రత్న రాజు తమ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు పెంటపాటి సూర్యారావు, జనరల్ సెక్రటరీ మాన్యం రామకృష్ణ, భాస్కర కళాశాల వ్యవస్థాపకులు భాస్కర రావు, ఆర్. టి.సి డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిపివేస్తామన్న సామాజిక భద్రతపించను దారులకు పించన్లు పునరుద్ధరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఏఇ ఆనందరావుని పార్వతీపురం పట్టణ సిపిఎం కమిటి పించను లబ్ధిదారులతో కలసి నిలిపివేస్తామన్న పించన్లు పునరుద్ధరించాని కోరారు.ఈ సందర్భముగా సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు,పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ,పాకల సన్యాసిరావు.మాట్లాడుతూ వృద్ధులకు, వితంతులకు, దివ్యాంగులకు ఇతరత్రవారికి.ప్రభుత్వం ప్రతినెల ఇస్తున్న పించన్లతో వారియొక్క అవసరములు తీర్చుకొనుటకు ఆసరాగ నిలుస్తున్నాయని.274 జీఓ ప్రాప్తిని సర్వేల్లో వచ్చిన రిపోర్టుల ప్రకారం నివేశఇండ్లు వైశాల్యం 1000 చ"అ"దాటిందని,ఎలక్ట్రికల్ మీటర్ రీడింగులో 300 యూనిట్లు దాటుతుందని, భూమి ఎక్కువుందని, ఆదాయపన్ను కడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగం కలదని 30 వార్డులలో సుమారు 350 నుండి 400 మందివరకు సర్వేలో వచ్చిన రిపోర్టుల ప్రకారం పించన్లకు అర్హులు కాదని నిరూపన చేయలేకపోతే పించన్లు నిలిపివేస్తున్నట్లు సచివాలయం వాలంటీర్లు నోటీసులు ఇస్తున్నారు.లిఈ పండగనెల పించన్లు వస్తాయో!రావో అనే ఆందోళనలో లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు.అర్హులై ఉండి నిరూపన చేసుకోలేని స్థితిలో ఉన్న లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతు పించన్లు నిలిపివేస్తే ఉద్యమం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సబ్యులు గుడుపూరు కృష్ణ,గెద్ద తులసి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 5వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-5 పరిధిలోగల కొత్త వార్డు నెంబర్లు 40 నుండి 63 వరకు వార్డులకు సంబంధించి ఖాళీగా ఉన్న షాపు రూమ్స్, కల్యాణ మండపంలు, రోడ్ సైడ్ మార్కెట్లకు తేదీ.06-01-2023న శుక్రవారం ఉదయం 11.00 గం. లకు జోన్-5 జోనల్ కార్యాలయం జ్ఞానాపురం నందు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ తెలిపారు.

వార్డు నెంబర్ - 41లో ములగాడ వాణిజ్య సముదాయం దుకాణం నెంబర్లు 4, 5, వార్డు నెంబర్ - 44లో షాదీఖానా కళ్యాణ మండపం, వార్డు నెంబర్-48లో బాపూజీ నగర్ వాణిజ్య సముదాయంలో దుకాణం నెంబర్. 1 నుండి 5 వరకు, వార్డు నెంబర్-51లో మాధవ స్వామి కళ్యాణ మండపం, వార్డు నెంబర్-62లో గుల్లలపాలెం దుకాణం, రోడ్డు ప్రక్కన మార్కెట్ హాకర్ మండలం, పల్లి వీధి రోడ్డు, సైడు మార్కెట్, కంచరపాలెం రోడ్డు సైడు మార్కెట్, అక్కయ్యపాలెం రోడ్డు సైడు మార్కెట్ వేలంపాట జరుగును.

ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు బహిరంగ వేలంపాటలో పాల్గొన వలసినదిగా కోరడమైనది. వివరములకు సంబంధిత పర్యవేక్షకుని జివిఎంసి 5వ జోనల్ కార్యాలయం పనివేళలో సంప్రదించవలసినదిగా కోరడమైనదని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# రూ.33 కోట్ల ఏయూఎంను అధిగమించిన ఎన్‌బిఎఫ్‌సి శ్రీరామ్ ఫైనాన్స్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కలిపి కంపెనీ ఏయూఎం రూ.33,000 కోట్లను చేరుకున్నట్లుగా భారతదేశంలోని అతిపెద్ద రిటైల్ ఎన్‌బిఎఫ్‌సి అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీ రామ్ ఫైనాన్స్) నేడిక్కడ ప్రకటించింది. ఆర్థిక వృద్ధి, గ్రామీణ మార్కెట్ల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల నేపథ్యంలో ఈ వృద్ధి చోటు చేసుకుంది. ఇది వాణిజ్య వాహనాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ద్విచక్ర వాహనాల ఫైనాన్సింగ్ కోసం డిమాండ్‌ను పెంచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో శ్రీరామ్ ఫైనాన్స్ తన 498 శాఖలు, 10,000 మంది ఉద్యోగుల ద్వారా 13,50,000 మంది కస్టమర్ల విభిన్న ఆర్థిక అవసరాలను తీరుస్తోంది. కంపెనీ ఈ రెండు రాష్ట్రాలలో 46,000 కంటే ఎక్కువ డిపాజిటర్లతో మొత్తం రూ.2930 కోట్ల దాకా భారీ స్థాయిలో ఫిక్స్‌హోడ్ డిపాజిట్ ఫ్రాంచైజీని కలిగి ఉంది. స్వయం ఉపాధి, ఎం ఎస్ఎంఈ ఆర్థిక వ్యవస్థను నడిపించడంపై కంపెనీ వృద్ధి వ్యూహం దృష్టి సారించింది. వాణిజ్య వాహనాల్లో అతిపెద్ద ఫైనాన్షియర్ అయిన శ్రీరామ్ ట్రాన్స్ పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ, అతి పెద్ద ద్విచక్ర వాహన ఫైనాన్సర్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ రుణాల అగ్రగామి అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ ఇటీవల శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ ఫైనాన్స్) గా విలీనం చేయబడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్ రూ. 37,500 కోట్ల పటిష్ఠ నికర విలువ, రూ. 1,71,000 కోట్ల నిర్వహణ కింది ఆస్తులతో వైవిధ్యభరిత సంస్థగా భారతదేశం అంతటా (సెప్టెంబర్-22 నాటికి) 67 లక్షల మంది కస్టమర్‌లకు తన సేవలను అందిస్తోంది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణల కోసం గ్రోత్ స్ట్రాటజీ: ఈ ప్రాంతంలో కంపెనీకి సంబంధించిన టాప్ 5 ఉత్పత్తులు వాణిజ్య వాహనాలు, ఎంఎస్ఎంఈలు, ద్విచక్ర వాహనాలు, గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్‌లకు ఫైనాన్సింగ్ గా ఉన్నాయి. బ్యాంకుల నుంచి సేవలు పొందలేకపోయిన వారికి, తక్కువ సేవలను పొందే వారికి ఆర్థిక సేవలను ఈ సంస్థ అందిస్తోంది మరియు ఈ విభాగాపు కస్టమర్‌లలో తన పరిధిని విస్తరిస్తోంది.స్వయం ఉపాధి పొందే విభాగంలో ప్రత్యేకించి అధికారిక ఆదాయ రుజువులు లేని వారు, తమ చిన్న వ్యాపారా లను విస్తరించేందుకు అవసరమైన మూలధనం లేని వారి మధ్య చొచ్చుకుపోవడాన్ని పెంచడంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 498 శాఖలు ఉండగా, 268 శాఖలలో వాణిజ్య వాహన రుణాలు అందించబడుతున్నాయి. ద్విచక్రవాహన, ఎంఎస్ఎంఈ, బంగారంపై రుణాలు, వ్యక్తిగత రు ణాలు 230 శాఖలలో అందించబడుతున్నాయి. 2023 మార్చి నాటికి, కొత్తగా 170 బ్రాంచీల్లో వాణిజ్య వాహ నాల రుణాలు అందించడం ద్వారా వీటి సంఖ్యను 438కి, కొత్తగా 80 బ్రాంచీల్లో ద్విచక్ర వాహన రుణాలు అం దించడం ద్వారీ ఈ బ్రాంచీల సంఖ్యను 310కి, అదే విధంగా కొత్తగా 260 శాఖల్లో బంగారంపై రుణాలను అం దించడం ద్వారా ఇలా అందించే బ్రాంచీల సంఖ్యను 490కి, కొత్తగా 208 శాఖల్లో ఎంఎస్ఎంఈ రుణాలు అం దించడం ద్వారా వాటి సంఖ్యను 438కి, కొత్తగా 60 శాఖల్లో వ్యక్తిగత రుణాలను అందించడం ద్వారా వీటి ఇ లా అందించే వాటి సంఖ్యను 438కి పెంచుకునే యోచనలో




కంపెనీ ఉంది. 2023 చివరి నాటికి అన్ని బ్రాంచ్ లలో అన్ని ఉత్పత్తులను విడుదల చేయాలనేది ప్రణాళిక. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫైనాన్స్ ఎండీ, సీఈఓ శ్రీ వైఎస్ చక్రవర్తి మాట్లాడుతూ, "శ్రీరామ్ ఫైనాన్స్ సాధారణ వ్యక్తికి రుణదాత. రెండు రాష్ట్రాలలో స్వయం ఉపాధి, ఎంఎస్ఎంఈ విభాగంపై దృష్టి పెట్టడమే మా వ్యూహం. ఎంఎస్ఎంఈలు అధిక వ్యయంతో కూడిన క్రెడిట్ తో బాధపడుతుంటాయి, వాటికి తరచుగా మూలధనానికి సకాలంలో యాక్సెస్ ఉండదు. క్రెడిట్ అవసరాలపై తగినంత డేటా లేకపోవడంతో మూలధనం కొరత మరింత అధికమవుతూ ఉంటుంది. మేం ఈ విభాగాన్ని, దాని క్రెడిట్ అవసరాలను అర్థం చేసుకోవడంలో ప్రత్యేకత క లిగి ఉన్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్ జాయింట్ ఎండీ, శ్రీ కె శ్రీనివాస్ మాట్లాడుతూ, "శ్రీరామ్ ట్రాన్స్ పోర్ట్ & శ్రీ రామ్ సిటీ అనే 2 కంపెనీలు కలిసి శ్రీరామ్ ఫైనాన్స్ ని ఏర్పరిచాయి. మేం మా బలాన్ని ఒకేచోట చేర్చుకు న్నాం. వచ్చే ఒక సంవత్సరంలో ఒకరి సామర్థ్యాన్ని మరొకరు ఉపయోగించుకోవాలని చూస్తున్నాం. శ్రీరామ్ ఫైనాన్స్ టాప్ 5 అత్యంత ముఖ్యమైన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. ఇక్కడ వృద్ధిని కొనసాగించడాన్ని కంపెనీ కొనసాగిస్తుంది. మేం ఎంఎస్ఎంఈ రుణ విభాగంపై దృష్టి పెడతా, ఇది ఆకట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, వృద్ధికి సంబంధించి ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటుంది, దాన్ని మేం భర్తీ చేయాలనుకుంటున్నాం" అని అన్నారు.

# ఏపీలో సైకో పాలన అంతం కావాలి : చంద్రబాబు



**అమరావతి:** కొద్ది రోజులు గడిస్తే చాలు కొత్త ఏడాదితో సరికొత్తగా క్యాలెండర్ స్టార్ట్ అవుతుంది. ఇదిలా ఉంటే 2022లో కరోనా బాగా తగ్గి భారీ ఊరట ఇవ్వడంతో ఏపీ రాజకీయం అంతా జనాల చెంతకు చేరింది. ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కే కార్యక్రమాన్ని తన తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నుంచి జిల్లాల దాకా తీసుకువచ్చారు. భారీ సభలు పెట్టి జనం మధ్యలో బటన్ నొక్కి ఇదిగో మీ నగదు అంటూ ఖాతాలలోకి నేరుగానే వేస్తున్నారు. ఈ సందర్భంగానే జగన్ తాను ప్రభుత్వం చేసే మంచిని చెప్పాలనుకుంటునంది విపక్షాలను విమర్శించాలనుకుంటున్నదీ కూడా అన్ని చెబుతున్నారు. ఒక విధంగా జగన్ ప్రభుత్వ సభలలోనే తన పార్టీ గురించి నాలుగు మంచి మాటలు చెప్పుకుంటున్నారు. ఎన్నికల ప్రచారాన్ని కూడా అలా చేసుకుంటూ వస్తున్నారు. మరి చంద్రబాబు ఊరుకుంటారా. ఆయన కూడా జిల్లాల టూర్లు చేస్తున్నారు. అన్ని చోట్లా ఆయన హడావుడిగా తిరుగుతున్నారు.ఏపీ సర్కార్ బడాయి కబుర్లు అంటూ జనంలోనే వైసీపీ గుట్టు బయటపెడుతున్నారు. 2022లో బాదుడే బాదుడు అంటూ స్టార్ట్ చేసి అన్ని జిల్లాలు తిరిగిన బాబు ఏడాది చివరకు వచ్చేసరికి ఇదేమి ఖర్మ అంటూ మరో కార్యక్రమాన్ని ఎత్తుకున్నారు. దాంతో జిల్లాల పర్యటనలు చేస్తూ వస్తున్నారు. ఇక బాబు ఏపీలో ఉన్న రాయలసీమ కోస్తా గోదావరి జిల్లాలలో టూర్లతో పాటు ఇయర్ ఎండింగ్ లో ఉత్తరాంధ్రాను ఎంచుకున్నారు.మూడు రోజుల విజయనగరం జిల్లా టూర్ ను బాబు పెట్టుకుని జగన్ సర్కార్ మీద హాట్ హాట్ కమెంట్స్ చేస్తూ వస్తున్నారు. ఏపీలో సైకో పాలన అంతం కావాలని సైకిల్ పాలన తిరిగి రావాలని ఆయన ప్రజలకు పిలుపు ఇస్తున్నారు. వచ్చేది మన ప్రభుత్వమే అంటున్నారు. ఉత్తరాంధ్రా టీడీపీకి కంచుకోట. కాబట్టి ఇక్కడ నుంచే గేర్ మార్చి స్పీడ్ పెంచాలని బాబు చూస్తున్నారు.ఇక జగన్ కూడా విశాఖ శ్రీకాకుళం జిల్లాలకు ఈ ఏడాదితో అనేక సార్లు వచ్చారు. అనేక కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. ఈ ఏడాది ఎండింగ్ లో ఫైనల్ టచ్ ని ఆయన ఉత్తరాంధ్రాలో ఇస్తున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా నర్శీపట్నంలో ఎనిమిది వందల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను జగన్ ఈ నెల 28న తన జిల్లా టూర్ లో శ్రీకారం చుడుతున్నారు. అలాగే నర్శీపట్నంలో ఆ రోజున మెడికల్ కాలేజీకి ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సాగునీటి ప్రాజెక్టులకు కూడా శ్రీకారం చుట్టనున్నారు. మొత్తానికి అటు జగన్ కానీ ఇటు బాబు కానీ 2022 చివరల్లో లాస్ట్ పంచ్ అన్నట్లుగా ఉత్తరాంధ్రాకే అధిక ప్రయారిటీ ఇవ్వడం విశేషం.

# టీడీపీ బీజేపీ పొత్తు సెట్ అయిపోయినట్లేనా ?

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు మిత్రులు ఉండరు. సమాయను కూలంగా చేతులు కలపడమే. దాన్ని బట్టి ప్లస్ మైనస్ లను చూసుకోవాల్సి ఉంటుంది. ఇక చూస్తే 2014 ఎన్నికల వేళకు తెలుగుదేశం పార్టీ బీజేపీల మధ్య పొత్తు కుదిరింది. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం ఏపీలో గెలిచింది. అయితే అనాడు తెలంగాణాలో బీజేపీ టీడీపీ పొత్తు వల్ల బీజేపీకి అయిదు సీట్లు లభించాయి. ఇక 2018 నాటికి పొత్తులు పెటాకులు అయ్యాయి.ఏపీలో మోడీ షాల మీద పెద్ద యుద్ధమే చంద్రబాబు చేశారు. అయితే 2019లో ఓటమి తరువాత మొత్తం సీన్ మారిపోయింది. చంద్రబాబు మళ్ళీ కమలం కోసం పొద్దుతిరుగుడు పువ్వులా తిరుగుతూనే ఉన్నారు. ఇక తెలంగాణాలో కూడా పరిణామాలు చకచకా మారిపోయాయి. ప్రతీ ఉప ఎన్నికలోనూ టీయారెస్ బీజేపీ టార్గెట్ చేస్తూ వచ్చింది. దాంతో టీయారెస్ కాస్తా బీయరెస్ గా మారి బీజేపీ మీద యుద్ధం ప్రకటించింది.ఇవన్నీ ఇల్లా ఉంటే మరో వైపు బీజేపీ బీయారెస్ ని ఓడించడానికి అన్ని రకాలైన అస్త్రాలను రెడీ చేసుకుంటోంది. అందులో భాగంగా తెలుగుదేశం పార్టీకి అత్యంత సన్నిహితుడైన మీడియా మొఘల్ ని అమిత్ షా కలిశారు. ఆయనతో చర్చలు జరిపారు. ఆ మీడియా మొఘల్ తెలుగుదేశం మేలు కోరుకున్న వారు కావడంతో బీజేపీ టీడీపీల పొత్తునకు అక్కడ బీజం పడింది అని అంటున్నారు.అదే విధంగా జూనియర్ ఎన్టీయార్ ని అమిత్ షా స్వయంగా పిలిపించుకుని హైదరాబాద్ లోని తాను బస చేసిన హెటల్ లో డిన్నర్ చేశారు. ఎన్టీయార్ కూడా టీడీపీకి చెందినవారే. ఇలా ముందు నుంచి ప్లాన్ ప్రకారమే టీడీపీ బీజేపీల మధ్య పొత్తుకు రూట్ పడింది అని అంటున్నారు. ఇక ఇపుడు మరో అడుగు ముందుకు పడింది.అందుకే చంద్రబాబు ఖమ్మం జిల్లా టూర్ పెట్టుకుని మరీ భారీ బహిరంగ సభను నిర్వహించారు.అని అంటున్నారు. ఈ పొత్తులు ఇలా ముందుకు రావడానికి మరో కారణం ఉంది అంటున్నరు. టీయారెస్ అలాగే ఉండిపోతే తెలుగుదేశాన్ని ఏపీ మూలాలు ఉన్న పార్టీ అని విమర్శించగలదు పైగా తెలంగాణావాదాన్ని మళ్ళీ వినిపించి 2018 నాటి గెలుపుని రిపీట్ చేసుకోగలదు. అయితే టీయారెస్ బీయారెస్ గా మారింది. జాతీయ పార్టీ అని చెప్పుకుంటోంది.ఏపీలో కూడా పోటీ చేయడానికి చూస్తోంది. దాంతో చంద్రబాబు




తెలంగాణాలో ప్రవేశించి హడావుడి చేసినా ఏమీ చేయలేని పరిస్థితి. మరో వైపు చూస్తే బీజేపీకి కూడా టీడీపీతో పొత్తు అంటే 2018 నాటి కాంగ్రెస్ అనుభవాలు గుర్తుకు వస్తాయి. అందుకే ఇన్నాళ్ళూ ఆగింది. ఇపుడు బీయరెస్ గా టీయారెస్ మారడంతో బీజేపీకి కూడా టీడీపీతో పొత్తుకు ఏ అభ్యంతరం లేకుండా పోతోంది.అందుకే చంద్రబాబు తెలంగాణలో పెద్ద ఎత్తున తిరుగుతూ చెడుగుడు ఆడిస్తున్నారు. అంతే కాదు మళ్లీ హైదరాబాద్ అభివృద్ధి అంటూ మాట్లాడుతున్నారు. ఉత్తర తెలంగాణా జిల్లాలలో కూడా వరసబెట్టి సభలను నిర్వహించి తెలుగుదేశాన్ని బలోపేతం చేయడానికి బాబు చూస్తున్నారు. తెర వెనక బీజేపీ టీడీపీ పొత్తు ఖరారు అయిపోయింది అని అంటున్నారు. సరైన సమయం చూసి రెండు పార్టీలు పొత్తు మీద ప్రకటన చేస్తాయని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణాలో ఉన్న ఆ పొత్తు ఏపీకి కూడా పాకడం ఖాయం కాబట్టి వైసీపీ ఇపుడు టోన్ పెంచి మరీ చంద్రబాబు మీద విమర్శలు చేస్తోంది అని అంటున్నారు. మరో వైపు బీయారెస్ నేతలు కూడా అవే ఆరోపణలు చేస్తున్నారు. బీజేపీతో పొత్తు కోసమే చంద్రబాబు ఈ ఎత్తులు వేస్తున్నారు అని బీయారెస్ నేతలు అంటే ఈ పార్టీ కాక పోతే ఆ పార్టీ ఈ రాష్ట్రం కాకపోతే మరో రాష్ట్రం అంటూ జగన్ కూడా విమర్శలు గుప్పించారు. దీని బట్టి చూస్తే రెండు పార్టీలు చంద్రబాబుని టార్గెట్ చేయడం వెనక పొత్తుల కథ ఉందని అంటున్నారు. మొత్తానికి బీజేపీ టీడీపీ లోపాయికారి పొత్తు బయటపడిన నాడు రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు నమోదు అవుతాయని అంటున్నారు.

## అమెరికా గజగజ.. అంధకారంలో 15లక్షల ఇళ్లు



**వాషింగ్టన్:** అగ్రరాజ్యం అమెరికా మంచు తుపానుతో గజగజలాడుతోంది. భారీగా కురుస్తున్న మంచు, చలిగాలులకు ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్ఠానికి పడిపోయాయి. మరోవైపు విద్యుత్ సరఫరా నిలిచిపోయి స్థానికంగా జనజీవనం అస్తవ్యస్తమైంది. అమెరికా వ్యాప్తంగా 15లక్షలకు పైగా ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు అంధకారంలో ఉండాల్సి వచ్చింది.

అమెరికా జాతీయ వాతావరణ సేవల వివరాల ప్రకారం.. శుక్రవారం ఉష్ణోగ్రతలు -48 డిగ్రీలకు పడిపోయాయి. అమెరికా వ్యాప్తంగా 20కోట్ల మందికి పైగా ప్రజలు మంచు తుపాను ముప్పు కింద ఉన్నారు. హైవేలపై మంచు భారీగా పేరుకుపోవడంతో వాటిని మూసివేశారు. దీంతో ప్రజలు క్రిస్మస్ ప్రయాణాలను వాయిదా వేయాల్సిన పరిస్థితి నెలకొంది. అక్కడ పరిస్థితి ఎలా ఉందంటే.. మరగబెట్టిన నీరు వెంటనే గడ్డకట్టేస్తుందని స్థానికులు చెబుతున్నారు. అటు విద్యుత్ సరఫరా లేక, బయటకు వెళ్లలేక తాము ఇబ్బందులు పడుతున్నామని న్యూయార్క్‌కు చెందిన ఓ మహిళ తెలిపారు.

శుక్రవారం ఒక్కరోజే 5వేల విమానాలు రద్దయ్యాయి. మరో 7600 విమానాలు ఆలస్యంగా నడిచాయి. ఒహైయోలో మంచు తుపాను కారణంగా 50 వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మిచిగాన్‌లోనూ 9 ట్రాక్టర్లు ఢీకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. మంచు ప్రభావం ఎక్కువగా ఉందని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు 'బాంబు సైక్లోన్'గా బలపడే ప్రమాదం ఉందని అక్యూవెదర్ సంస్థ తెలిపింది. ఈ క్రమంలోనే న్యూయార్క్ గవర్నర్ కాథీ హోచుల్.. ఇతర ప్రాంతాల గవర్నర్లతో కలిసి స్థానికంగా 'అత్యవసర పరిస్థితి'ని ప్రకటించారు.

## దేవరపల్లి రాజేశ్వరి పట్టణానికి చేసిన సేవలు మరువరానిది : పెండెం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** దివంగత నేత మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దేవరపల్లి రాజేశ్వరి పిఠాపురం పట్టణానికి చేసిన సేవలు మరువరానివని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజేశ్వరి 13వ వర్ధంతి సందర్భంగా పిఠాపురం ఆర్ఆర్ పార్క్ నందు ఉన్న రాజేశ్వరి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమానులేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ రాజేశ్వరి పిఠాపురం మున్సిపాలిటీకి ప్రథమ మహిళ చైర్మన్ గా పనిచేసి పట్టణానికి ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు . రాజేశ్వరి లేని లోటు మరువ రానిదేని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతం ఇందిరా నెహ్రూ ,పిఠాపురం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గండేపల్లి బాబి, కుక్కుటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అగంటి ప్రభాకర్,జై గణేష్ ఆలయ చైర్మన్ ముమ్మిడి శ్రీను, శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానం చైర్మన్ రెడ్డెం జనార్ధన్ ,అర్బన్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, సోమేశ్వరి స్వామి ఆలయ చైర్మన్ సురవరపు కోటేశ్వరరావు ,కుంతీ మాధవ స్వామి ఆలయ చైర్మన్ వరద శేషు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ నియంత్రణపై కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆరోగ్య శాఖమంత్రి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మంసుక్ మాండవీయ వివిధ రాష్ట్రాల ఆరోగ్య శాఖా మంత్రులతో దేశంలో తాజాగా కోవిడ్ వ్యాప్తి, తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాక్సినేషన్, ఆసుపత్రుల సంసిద్ధత , కోవిడ్ నియంత్రణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని జి.వి.ఎం .సి నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం కోవిడ్ కేసులు నమోదు కాలేదని, అయినప్పటికి అధికార యంత్రాంగాన్ని , ప్రజలను అప్రమత్తం చేశామని వివరించారు.

రాష్ట్రంలో పెద్ద ఎత్తున వాక్సినేషన్ కార్యక్రమం జరిగిందని ఇంకా వాక్సినేషన్ కొరకు ఆంధ్ర ప్రదేశ్ కు వాక్సిన్ లను సరఫరా చేయాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# గతేడాదితో పోలిస్తే ఈ ఏడాదే ఎక్కువగా నేరాలు



2022 సంవత్సరానికిగానూ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోటుచేసుకున్న నేరాలకు సంబంధించి వార్షిక నేర నివేదికను రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ నేడు విడుదల చేశారు. ఈ నేర నివేదికలో 2021 సంవత్సరంతో పోలిస్తే నేరాలు మొత్తం 2022 సంవత్సరంలో 19 శాతం పెరిగాయని వెల్లడించారు.

మహిళలపై నేరాలు... సైబర్ నేరాలు ఎలా ఉన్నాయంటే ముఖ్యంగా ఈ సంవత్సరం మహిళలపై నేరాలు 17 శాతం పెరిగాయని, అస్తి నేరాలు 23 శాతం పెరిగాయని పేర్కొన్నారు. అన్నిటికంటే అత్యధికంగా ఈ సంవత్సరం సైబర్ నేరాలు 66 శాతం పెరిగాయని పేర్కొన్నారు. ఇక రోడ్డు ప్రమాదాల కేసులు కూడా 19 శాతం పెరిగాయని, ప్రమాదాలలో మరణాలు మాత్రం 0.91 శాతానికి తగ్గాయని వెల్లడించారు.

2022లో హత్యలు, అత్యాచార కేసుల పరిస్థితి ఇలా 2022 సంవత్సరంలో ముఖ్యంగా హత్యలు 29 శాతం తగ్గాయని, కిడ్నాప్ లు కూడా 38 శాతం తగ్గాయని తెలిపారు. అత్యాచార కేసులు 1.33% తగ్గాయి అని పేర్కొన్న సీపీ మహేష్ భగవత్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో వరకట్న మరణాలు 5.88% తగ్గాయన్నారు. ఉద్దేశపూర్వకంగా చేసిన నరహత్య కేసులు 50 శాతం తగ్గాయని, రెండు శాతం బలహీన వర్గాలపై నేరాలు తగ్గాయన్నారు. అటెన్షన్ డైవర్షన్ కేసులు 11.67 శాతం తగ్గాయని పేర్కొన్నారు.

డ్రగ్స్ పై 2022 నేర నివేదికలో అంశాలివే అస్తి కేసుల్లో అస్తి రికవరీ రేటు 57శాతం నుండి పెరిగింది 63 శాతంకి పెరిగిందని పేర్కొన్నారు. ఎన్‌డిపిఎస్ కేసుల అమలు 140 శాతం పెరిగిందని , PITA కేసులు 3 శాతం తగ్గాయన్నారు. గుట్కా కేసులు 131 శాతం తగ్గాయని పేర్కొన్నారు. 2022 సంవత్సరం లో 94 మంది డ్రగ్స్ నేరస్తులను పీడీ యాక్ట్ కింద అదుపులోకి తీసుకున్నట్టు వెల్లడించారు. మొత్తం 7502.8 కిలోల గంజాయిని 2022 సంవత్సరం లో స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. 83.89 లీటర్ల హషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించిన సీపీ మహేష్ భగవత్, 73 గ్రాముల హెరాయిన్, 63.35 గ్రాముల MDMA, 38 గ్రాములు కొకైన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మారుతున్న నేరాల సరళి .. రోజు కొత్త పోలీసింగ్ చేస్తున్నామన్న సీపీ మహేష్ భగవత్ రాష్ట్రంలో మారుతున్న టెక్నాలజీ తో పాటు కొత్త కొత్త నేరాలు కూడా చోటుచేసుకుంటున్నాయని, వాటన్నింటినీ చాలెంజింగ్ గా తీసుకొని ప్రతిరోజు కొత్త పోలీసింగ్ విధానంతో రాచకొండ పోలీసులు ముందుకు వెళ్తున్నారని రాచకొండ సీపీ మహేష్ భగవత్ తెలిపారు. పోలీసులు తమ ముందు ఈ సంవత్సరం వచ్చిన ప్రతి సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు అని, కేసులను త్వరితగతిన విచారించి, నేరస్తులను పట్టుకోవడానికి రాచకొండ పోలీసులు కీలకంగా పని చేశారని రాచకొండ సీపీ మహేష్ భగవత్ పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ గా తనుకు ఆరున్నరేళ్ళుగా అవకాశం కల్పించిన ప్రభుత్వం, తనపై ఉంచిన నమ్మకాన్ని శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా చూపించానని ఆయన పేర్కొన్నారు.

# మాజీ జేడీ లక్ష్మీనారాయణకు "మెగా" ఆహ్వానం



సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఏ పార్టీలో చేరనున్నారు. వచ్చే ఎన్నికల్లో మాజీ జేడీ తాను విశాఖ నుంచి పోటీ చేస్తానని గతంలోనే స్పష్టత ఇచ్చారు. కానీ, ఏ పార్టీ నుంచి అనే అంశం పైన క్లారిటీ ఇవ్వలేదు. ఏపీలో కొత్త పార్టీల ఎంట్రీ వేళ ఆయన అడుగులు ఆసక్తిగా మారుతున్నాయి. 2019 ఎన్నికల్లో జనసేన నుంచి విశాఖ ఎంపీగా పోటీ చేసిన మాజీ జేడీ ఓడారు. ఆ తరువాత కొంత కాలానికే జనసేన వీడారు. ప్రస్తుతం సామాజిక సేవ.. విశాఖ కేంద్రం అక్కడ ప్రధాన అంశాలపైన ఫోకస్ పెడుతున్నారు. ఇప్పుడు మాజీ జేడీకి మెగా ఫ్యామిలీ నుంచి ఆహ్వానం వచ్చింది. అదే ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు మెగాస్టార్ చిరంజీవి మానస పుత్రిక బ్లడ్ బ్యాంక్. (ఆదివారం) హైదరాబాద్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వేదికగా ఒక ముఖ్యమైన కార్యక్రమం జరగనుంది. మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నారు. చిరంజీవి సోదరి మాధవి ఈ బ్లడ్ డోనేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందు కోసం సబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణను ముఖ్య అతిధిగా ఆహ్వానించారు. సినీ - ఇతర రంగాల ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. మెగా ఫ్యాన్స్ తో పాటుగా జనసేన ముఖ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. బ్లడ్ డొనేషన్ పైన అవగాహన పెంచటంతో పాటుగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.

సీబీఐ మాజీ జేడీకి ప్రత్యేక గుర్తింపు ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో రక్తదానం చేసిన వారికి ప్రత్యేకంగా సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నారు. మెగాస్టార్ చిరంజీవి, రాం చరణ్ సంతకాలతో ఉన్న సర్టిఫికెట్స్ రక్తదానం చేసిన వారికి అందిస్తారు. ఎవరికైనా రక్తం అవసరంలో ఉన్న వారికి రక్తదాతలు సిఫార్సు చేస్తే వెంటనే అవసరంలో ఉన్న వారికి రక్తం అందింస్తారు. అదే విధంగా రక్తదానం చేసిన వారికి ఈ సారి ప్రత్యేకంగా ఇచ్చిన ధృవపత్రాలతో ఇతరత్రా సదుపాయాలు కల్పిస్తున్నారు. హైదరాబాద్ తో పాటుగా విశాఖలో ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో చికిత్స బిల్లుల్లో రాయితీ పొందే విధంగా అవకాశం కల్పిస్తున్నారు.

రక్తదాతలకు ప్రత్యేక సదుపాయాలు బ్లడ్ డొనేషన్ క్యాంపుకు వచ్చే వారి కోసం నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసారు. రక్తదానం చేసిన వారికి సత్కారాలు నిర్వహించాలని నిర్ణయించారు. అదే విధంగా రేపు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎల్ బీ నగర్ నుంచి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వరకు సాయింత్రం ఎల్ బి నగర్ వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు ప్రకటించారు.

చిరంజీవి బ్లడ్ బ్యాంకును కొద్ది రోజుల క్రితం బిటీష్ డిప్యూటీ హైకమిషనర్ సందర్శించి రక్తదానం చేసారు. తన అభిమానులే తన బ్లడ్ బ్యాంకు సక్సెస్ అవ్వటానికి కారణమని చిరంజీవి చెప్పుకొచ్చారు. ఇక, ఇప్పుడు రేపు నిర్వహించే ఈ భారీ కార్యక్రమం సక్సెస్ దిశగా నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## జెడ్‌పిలో క్రిస్మస్ వేడుకలు



**విజయనగరం:** జిల్లా పరిషత్ ఆవరణలో, డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు శనివారం జరిగాయి. ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కేక్ కటింగ్ చేశారు. జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్లు కట్టించాల్సిందే




**విజయనగరం:** ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాల్సిందేనని, పూర్తి బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్లదేనని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. మరింత శ్రద్ధ వహించి శత శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల సహాయం తీసుకొని ముందుకెళ్లాలని చెప్పారు. గృహ నిర్మాణాలు, ఇతర ప్రభుత్వ భవన నిర్మాణాల ప్రగతిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇతర అధికారులతో ఆమె శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సచివాలయంలో పరిధిలోని లే అవుట్ల వారీగా ఇళ్ల నిర్మాణాలు ప్రగతిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆరా తీశారు. ప్రస్తుత దశల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రగతి సరిగా చూపని ఇంజనీరింగ్ సహాయకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్ల సహాయంతో క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల్లో పురోగతి సాధించాలని ఆదేశించారు. నిర్మాణాలు ముగింపు దశకు చేరుకున్న తరుణంలో కొంత మంది ప్రాథమిక కారణాలను చెప్పటంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు అందరూ ఫలితాలు సాధించాలని, మరింత శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.

సమావేశంలో హౌసింగ్ పీడీ రమణ మూర్తి, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనం టికెట్లు నిమిషాల్లోనే ఖాళీ



తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి ఊహించని డిమాండ్ కనిపిస్తోంది. జనవరి 2వ తేదీ నుంచి పది రోజుల పాటుగా భక్తులకు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. ఇందు కోసం ఈ రోజు టీటీడీ వెబ్ సైట్ ద్వారా టికెట్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ ఉదయం టికెట్లను విడుదల చేసింది. పది రోజులకు రూ 300 దర్శనం టికెట్లను భక్తులు ఆన్ లైన్ లో అందుబాటులోకి తీసుకొచ్చింది. రోజుకు రెండు వేల చొప్పున అందుబాటులో ఉంచిన రెండు లక్షల ప్రత్యేక దర్శనం టికెట్లు కేవలం 45 నిమిషాల్లో పూర్తయ్యాయి.

అప్పటికే భక్తులు పెద్ద సంఖ్యలో ఆన్ లైన్ ద్వారా ఈ దర్శన టికెట్లు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ, టీటీడీ నిర్ణయించిన కోటా పూర్తి కావటంలో అప్పటి వరకు వేచి చూసిన భక్తులను నిరాశ ఎదురైంది. ఇదే సమయంలో ఆన్ లైన్ టికెట్లు దక్కించుకోలేకపోయిన భక్తుల కోసం టీటీడీ మరో నిర్ణయం తీసుకుంది. దర్శనం భక్తులకు జనవరి 1వ తేదిన ఆఫ్ లైన్ విధానంలో టోకెన్లు కేటాయించనున్నారు. తిరుపతిలోని 9 కేంద్రాలు ద్వారా రోజుకి 50 వేల చొప్పున 5 లక్షల టోకెన్లు జారీ చేయనున్నారు. జనవరి 1వ తేదీ నుంచి సంక్రాంతి ముగిసే వరకూ వీఐపీ సిఫార్సు లేఖలను అనుమతించకూడదని టీటీడీ నిర్ణయించింది. జనవరి 1, 2 తేదీల్లో కొత్త సంవత్సరం, వైకుంఠ ఏకాదశి నాడు శ్రీవారిని దర్శించుకొనేందకు ప్రముఖులతో పాటుగా సాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉంది.

దీంతో, నేరుగా ప్రొటోకాల్ జాబితాలో ఉన్న వారు వస్తేనే వారికి ప్రత్యేకంగా దర్శన సదుపాయం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. లేఖలను మాత్రం అనుమితించకూడదని డిసైడ్ అయింది. జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు వైకుంఠ ద్వారా దర్శనం కోసం టికెట్లు పొందిన వారినే దర్శనానికి అనుమతించాలని నిర్ణయించింది. టికెట్లు లేని వారిని తిరుమలకు అనుమతించినా. .దర్శనానికి మాత్రం అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో, వచ్చే వారం నుంచి సంక్రాంతి పండుగ ముగిసే వరకూ తిరుమల కొండ పైన భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. జనవరి 1వ తేదీ నుంచి ఆఫ్ లైన్ లో సర్వ దర్శనం టికెట్లు తిరుపతిలో పొందాలని టీటీడీ భక్తులకు సూచిస్తోంది.

## కారు లోయలోపడి 8 మంది అయ్యప్ప భక్తులు మృతి



**కొచ్చి/తిరువనంతపురం:** కేరళలోని శబరిమలలోని అయ్యప్ప ఆలయంలో స్వామి దర్శనం చేసుకుని తిరిగి ఇంటికి బయలుదేరిన ఎనిమిది మంది అయ్యప్ప భక్తులు ప్రమాదంలో చిపోయారు. శుక్రవారం రాత్రి కేరళలోని ఇడుక్కి జిల్లాలోని కుమిలి సమీపంలో అయ్యప్ప భక్తులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు బోల్తాపడి పక్కలో ఉన్న లోయలో పడి 8 మంది అయ్యప్ప భక్తులు మృతి చెందారని కేరళ పోలీసులు తెలిపారు.

దట్టమైన పొగమంచు కారణంగా కారు చెట్టును ఢీకొని క్షణాల్లో లోయలో పడిందని పోలీసుల ప్రాథమిక విచారణలో వెలుగు చూసిందని సమాచారం. ఇడుక్కి జిల్లాలోని కుమిలి-కంబం జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో అయ్యప్ప భక్తులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదం జరిగిందని కేరళ పోలీసులు తెలిపారు.

కారులో డ్రైవర్ తో సహ మొత్తం 10 మంది అయ్యప్ప భక్తులు ఉన్నారు. ఈ పమాదంలో ఏడు మంది అయ్యప్ప భక్తులు అక్కడికక్కడే మరణించారు. ఒకరు ఆసుపత్రిలో మరణించారని పోలీసులు అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 10 ఏళ్ల బాలుడు సహా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, వారికి చికిత్స అందిస్తున్నామని పోలీసులు అన్నారు.

తీర్థయాత్ర ముగించుకున్న అయ్యప్ప భక్తులు తమిళనాడులోని తేని జిల్లా అండిపట్టిలోని తన స్వగ్రామానికి తిరిగి వెలుతున్న సమయంలో ఈ ఘటన జరిగిందని కేరళ పోలీసులు తెలిపారు. లోయ దాదాపు 60 అడుగుల లోతులో ఉందని, ప్రతికూల వాతావరణంలో లోయలో పడి చనిపోయిన అయ్యప్ప భక్తుల మృతదేహాలను బయటకు తీయడానికి రెస్క్యూ టీమ్‌కు చాలా గంటలు పట్టింది. కేరళలోని అటవీ ప్రాంతంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రానున్న రోజుల్లో రాత్రి ప్రయాణాలు తగ్గించాలని కేరళ పోలీసులు సూచించారు.

# భారతావనిలో అన్ని మతాలు సమానమే : కలెక్టర్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతావనిలో అన్ని మతాలు సమానమేనని, అన్ని పండుగలు అందరూ కలిసి చేసుకునే స్ఫూర్తి ఉన్నదని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున చెప్పారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రైస్తవ మిషనరీలు మన దేశంలో వైద్య, విద్యా రంగంలో ఎంతో సేవ చేయడం అందరికీ తెలుసన్నారు. కోవిడ్ ను దృష్టి లో ఉంచుకొని ప్రతి ఒక్కరూ క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవాలన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రేమ, ప్రేర ణతోనే విదేశాల నుండి కూడా వచ్చి మన దేశంలో బడుగు బలహీన వర్గాల వారి ఉన్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఏజె న్సీ ప్రాంతంలో కూడా మిషనరీల సేవల ను వెలకట్టలేనివిగా ఆమె అభివర్ణిం చారు. క్రీస్తు బోధనలు అన్ని మతాల వారికి అచరణీయమని అన్నారు.

అనంతరం ప్రభోదకులు ఏసుపాదం బైబిల్లోని వాక్యము లను గూర్చి వివరించారు. ఏసుక్రీస్తు ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కేకును కట్ చేశారు. సెయింట్ లూక్స్ కాలేజీ విద్యార్థుల సంగీత విభావరి, నాట్యాలు అందరినీ అలరించాయి.

ఈకార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ జాన్ వెస్లీ, జెడ్.పి. సి.ఈ.ఓ శ్రీరామమూర్తి, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్లా సుజాత , జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.ఎ రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన అలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** క్రిస్టమస్ పండుగ శుభ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావురేపు మధ్యాహ్నం పార్వతీపురంలో గల వారి నివాసం వద్ద భోజన ఏర్పాట్లు చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఇప్పటికే నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరికీ పేరు పేరునా ఆహ్వానము తెలియచేయడం జరిగినది. కావున అందరూ తప్పక రేపటి మధ్యాహ్నం భోజన కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా విన్నపం.

## అనకాపల్లిలో కంచి కామకోటి పీఠాధిపతులకు ఘనస్వాగతం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్యులు శ్రీ శంకర్ విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారు శోభాయాత్రలో భాగంగా అనకాపల్లి బైపాస్ రోడ్డు నూకాంబిక అర్చి వద్ద విచ్చేశారు. శ్రీ శంకర్ విజయేంద్ర సరస్వతి మహాస్వామిని శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం తరుపున పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వైసీపీ యువ నాయకులు దాడి జైవీర్ ఆయనకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో. దాడి జగన్ ప్రభాకర్, జిల్లా దేవాదాయశాఖ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్, కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, భక్తులు ఆలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# శీతాకాలం ఇవి తింటే.. జిమ్‌కు వెళ్లకుండానే బరువు తగ్గుతారు..!



శీతాకాలం చల్లని వాతావరణంలో యాక్టివ్‌గా ఉండేవారు కూడా బద్ధకంగా తయారవుతారు. ఈ కాలంలో చాలా మంది తెలియకుండానే బరువు పెరుగుతూ ఉంటారు. చల్లటి వాతావరణం కారణంగా ఉదయాన్నే లేచి వ్యాయామం చేయడానికి శరీరం సహకరించదు. తద్వారా ఫిట్‌నెస్ రొటీన్ అదుపు తప్పుతుంది. దీంతో శరీరంలో క్యాలరీలు.. పెరిగి కొవ్వుగా మారుతుంది. చలికాలంలో శరీరానికి ఎండ తగలకపోవడం వల్ల సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ (ఎస్ఏడీ) సమస్య తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీని కారణంగా ఆహారపు కోరికలు, మోతాదుకు మించి ఆహారం తీసుకోవడం వంటివి చేస్తూ ఉంటారు. దీని కారణంగా.. బరువు పెరుగుతారని, బరువు తగ్గాలనుకునే వారు సక్రమంగా వెయిట్ లాస్ కాలేరని నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో జిమ్‌కు వెళ్లకుండా బరువు ఎలా తగ్గాలో.. ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్, పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ మనకు వివరించారు. మన శరీరాన్ని హైడ్రెట్‌గా ఉంచే.. ఫ్యాట్ లెస్ ఆహార పదార్థాలు చాలా ఉన్నాయని అన్నారు. ఈ లో ఫ్యాట్ ఆహార పదార్థాలు.. జీర్ణక్రియకు సహాయపడతాయి, బరువు తగ్గడానికి కూడా తోడ్పడతాయి. శీతాకాలంలో బరువ తగ్గడానికి సహాయపడే ఆహార పదార్థాలు ఏమిటో తెలుసుకోవాలి.

**బీట్‌రూట్..** 100 గ్రాముల బీట్‌రూట్‌లో కేవలం 43 కేలరీలు, 0.2 గ్రాముల కొవ్వు, 10 గ్రాముల కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. శీతాకాలంలో మీ డైట్‌లో ఎక్కువగా బీట్ రూట్ చేర్చుకుంటే.. బరువు తగ్గడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఈ దుంపలో పుష్కలంగా ఉండే నైట్రేట్స్ ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. కాబట్టి రోజూ ఓ గ్లాసు జ్యూస్ తాగాలి. దీంట్లో ఇనుమూ పెద్ద మొత్తంలోనే ఉంటుంది. ఇది రక్తహీనత రాకుండా చూస్తుంది. క్యాల్షియం, ఖనిజాలు మెండుగా ఉండే దుంప ఇది. ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా ఉండటానికి ఇవి తోడ్పడతాయి.

**క్యారెట్..** శీతాకాలంలో క్యారెట్ ఎక్కువగా దొరుకుతుంది. క్యారెట్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి క్యారెట్ బెస్ట్ అప్షన్. కాలేయంలో కొవ్వులు పేరుకుపోకుండా క్యారెట్ ఉపయోగపడుతుంది. క్యారెట్‌లోని యాంటీఆక్సిడెంట్స్, విటమిన్-ఎ శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపిస్తాయి. క్యారెట్‌లోని ఫ్లావనాయిడ్ కాంపౌండ్స్ చర్మాన్ని, ఊపిరితిత్తులకు రక్షణ కల్పిస్తాయి.

**ఆకుకూరలు..** శీతాకాలం బరువు తగ్గాలనుకున్నా, బరువు పెరగకుండా ఉండాలన్నా... మీ ఆహారంలో ఫైబర్ సమృద్ధిగా తీసుకోవాలి. ఈ కాలంలో ఆకుకూరలు ఎక్కువాగా తీసుకుంటే మంచిది, వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. పాలకూర, ఆవకూర, మెంతి కూరలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి బరువు తగ్గాలనుకునే వారికి బెస్ట్ ఆప్షన్.

**ముల్లంగి..** ముల్లంగిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, పొట్ట కొవ్వు కరుగుతుంది. ముల్లంగి కడుపుని శుభ్రపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది.

**జామకాయ..** జామపండులో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. రోజువారీకి అవసరమైన ఫైబర్‌లో 12% జామకాయ నుంచిలభిస్తుంది. చలికాలంలో జామకాయ తింటే.. త్వరగా బరువు తగ్గుతారు. దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి.. ఇవి జీర్ణక్రియ, జీవక్రియను మెరుగుపరుస్తాయి.

# లివర్ క్యాన్సర్ ఉంటే ఈ లక్షణాలు ఉంటాయి



క్యాన్సర్ ప్రారంభ దశలో నివారించదగినది అయితే, క్యాన్సర్, శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించక ముందే మెడికల్ చెకప్ అవసరం.

**లక్షణాలు..** క్యాన్సర్ రీసెర్చ్ యూకె ప్రకారం, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అత్యంత సాధారణ లక్షణం అలసట, అనారోగ్యంగా అనిపిస్తుంది. లక్షణాలు ఏంటంటే..

అనారోగ్యం, బరువు తగ్గడం, కడుపు నొప్పి, కళ్ళు, చర్మం పసుపు రంగులోకి మారడం, పొత్తి కడుపులో ద్రవం పేరుకుపోవడం.

స్వచ్ఛంద సంస్థ అధునాతన ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ని అది ఎక్కడ నుండి ప్రారంభమైందో, చికిత్స తర్వాత కొంత సమయం తర్వాత తిరిగి వచ్చిన క్యాన్సర్. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చాలా అరుదు, తరచుగా ఎటువంటి లక్షణాలతో వస్తుందని నమ్ముతారు. అందువల్ల ఇది మొదట నిర్ధారణ అయినప్పుడు ఇది చాలా అభివృద్ధి చెందుతుంది.

**కాలేయానికి వస్తే..** కొన్నిసార్లు లక్షణాలు తర్వాతి దశలో మాత్రమే కనిపిస్తాయి. స్వచ్ఛంధ సంస్థ ప్రకారం, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వ్యాపించే అత్యంత సాధారణ ప్రదేశం కాలేయం. ఇది ఊపిరితిత్తులకు, ఉదరం లోపల లేదా శోషరస కణుపులకు కూడా వ్యాపిస్తుంది. అరుదుగా మాత్రమే ఎముకలకి వ్యాపిస్తుంది. కాబట్టి, క్యాన్సర్ ఎక్కడ వస్తుందనే దానిని బట్టి, లక్షణాలను చూద్దాం.

మెటాస్టాసిస్ క్యాన్సర్ అని పిలిచే క్యాన్సర్ వ్యాప్తి స్థానాన్ని బట్టి లక్షణాలు ఉంటాయి. క్యాన్సర్ రీసెర్చ్ యూకె ప్రకారం, క్యాన్సర్ కాలేయానికి వస్తే ఎలాంటి లక్షణాలు ఉంటాయి.

కడుపు కుడివైపున ఇబ్బంది, నొప్పి, ఒంట్లో ఇబ్బంది, ఆకలి లేకపోవడం బరువు తగ్గడం, కడుపు ఉబ్బడం, కామెర్లు, చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారడం, క్యాన్సర్ లంగ్స్‌కి వస్తే లక్షణాలు ఏముంటాయంటే.. దగ్గు, రాత్రిపూట మరీ ఎక్కువగా ఉంటుంది, శ్వాస ఆడకపోవడం, ఛాతీ ఇన్ఫెక్షన్స్, దగ్గుతున్నప్పుడు రక్తం రావడం, ఛాతీ, ఊపిరితిత్తుల మధ్య ద్రవం పేరుకుపోవడం.

క్యాన్సర్ ఎముకలకి రావడం చాలా తక్కువ. ఒక వేళ వస్తే ఏమేం లక్షణాలు ఉంటాయి.

వెన్నునొప్పి, రెస్ట్ తీసుకుంటే వెన్నునొప్పి ఎక్కువ అవుతుంది. బలహీనమైన ఎముకలు విరగడం, రక్త కాల్షియం పెరగడం, హైపర్ కాల్కేమియా, డీ హైడ్రేషన్, గందరగోళం, అనారోగ్యం, కడుపు నొప్పి, మలబద్ధకం, తక్కువ స్థాయి రక్త కణాలు, రక్తహీనతకు కారణమవుతాయి. సంక్రమణ ప్రమాదం, గాయాలు, రక్తస్రావం.

వీటికి దూరంగా ఉంటే మంచిది..

ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కారణాలు స్పష్టంగా తెలియవు. అయినప్పటికీ, కొన్ని ప్రమాద కారకాలకి దూరంగా ఉండాలి. మోయో క్లినిక్ ప్రకారం, అవేంటంటే..

ధూమపానం, మధుమేహం, ప్యాంక్రియాటైటిస్ చరిత్ర, క్యాన్సర్ ప్మాదాన్ని పెంచే జన్యు సింద్రోమ్స్ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్.

# కలబంద ఇలా తీసుకుంటే.. కొలెస్ట్రాల్ కరుగుతుంది..!



శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం మంచిదే.. కానీ అది మితిమీరితేనే మనకు ముప్పు పొంచి ఉందని సిగ్నల్. లైఫ్ స్టైల్ మార్పులు, చెడు ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా చాలా మంది అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ రెండు రకాలు ఉంటుంది. ఒకటి చెడు కొలెస్ట్రాల్, రెండు మంచి కొలెస్ట్రాల్. మన శరీరంలో చెడ్డ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) ఎక్కువైతేనే ప్రమాదం. దీంతో గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ముప్పు ఎక్కువవుతుంది. అదే మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) రక్తంలోంచి చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించటానికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ మీ గుండె ఆరోగ్యానికి చాలా ప్రమాదం. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే.. గుండె జబ్బులు, స్ట్రోక్, గుండెపోటు, హైపర్‌టెన్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వీటిని దృష్టిలో ఉంచుకుని రక్తంలో చెడు కొలెస్ట్రాల్ లెవల్ కంట్రోల్ ఉంచుకోవాలని చెబుతున్నారు. మనం గార్డెన్‌లో కలబంద... కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో ఎఫెక్టివ్‌గా పని చేస్తుందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది.

కలబంద గుజ్జుకు చెడు కొలెస్ట్రాల్-తగ్గించే లక్షణాలు ఉందని పేర్కొంది. అలోవెరా జెల్ తీసుకోవడం వల్ల సిరల్లో కొవ్వు పదార్థాలు ఏర్పడటం ఆగిపోతుందని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్న కుందేళ్లకు, కలబంద గుజ్జు ఇవ్వడంతో చెడు కొలెస్ట్రాల్ తగ్గిందని ఈ అధ్యయనంలో గుర్తించారు.

శరీరానికి అవసరమైన పోషకాలన్నింటినీ కలబంద అందించగలదు. దీనిలో ఎ, బి, సి, ఇ విటమిన్లతోపాటు 18 రకాల అమైనో ఆసిడ్లుంటాయి. ఇవి శరీరంలోని మలినాలను తొలగించి, మెటబాలిజాన్ని మెరుగుపరుస్తాయి. తద్వారా బరువును తగ్గుతుంది.

**ఎలా తీసుకోవాలి..?** కలబంద గుజ్జును పచ్చిగా తీసుకోవచ్చు, జ్యూసలు, స్మూతీస్, సలాడ్‌లలో కూడా వేసుకోవచ్చు. అయితే అలోవెరా జెల్‌ను కలెక్ట్ చేసేప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే, దానిపై రబ్బరు పాలు పొర ఉంది, దీనిలో టాక్సిన్స్ ఉంటాయి.

**ఈ లాభాలు ఉంటాయి..** చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంతో పాటు, అలోవెరా జెల్‌లో అనేక ఇతర ప్రయోజనాలను కూడా ఇస్తుంది.

చర్మం బిగుతుగా ఉంటుంది. వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. రోగనిరో ధక శక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. యాంటీ ఏజింగ్ గుణాలను అందిస్తుంది. ఇన్ఫెక్షన్స్‌ను నివారిస్తుంది.


# టీనేజర్స్‌లో థైరాయిడ్ చిన్నవిషయం కాదు: ముందస్తుగా చూడవలసిన లక్షణం

యుక్తవయసులో థైరాయిడ్ సమస్యలు వారి శారీరక మరియు మానసిక ఎదుగుదలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని మనందరికీ తెలుసు. థైరాయిడ్ అనేది మెడలోని సీతాకోకచిలుక ఆకారపు గ్రంథి, ఇది జీవక్రియ మరియు పెరుగుదలను నియంత్రించడానికి థైరాయిడ్ హార్మోన్లను స్రవిస్తుంది. ఇది గుండె మరియు ఇతర ముఖ్యమైన అవయవాల పనితీరుకు కూడా సంబంధించినది. థైరాయిడ్ రుగ్మతలు హైపోథైరాయిడిజం లేదా హైపర్ థైరాయిడిజంకు కారణమవుతాయి. ఈ రెండు పరిస్థితులు యుక్తవయసులో మాత్రమే కాకుండా ఎవరికైనా సాధారణ శారీరక పనితీరును ప్రభావితం చేస్తాయి.

హైపోథైరాయిడిజం పెద్దవారిలో కంటే యుక్తవయసులో తక్కువగా ఉన్నప్పటికీ, తరువాత అభివృద్ధి చెందే అవకాశం గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల, థైరాయిడ్ రుగ్మతలను ముందుగానే గుర్తించడం మరియు చికిత్స చేయడం చాలా అవసరం. టీనేజర్లలో థైరాయిడ్ సమస్యల కారణాలు, లక్షణాలు, సమస్యలు, చికిత్స మరియు నివారణ గురించి తెలుసుకోండి.

ఏ రకాలు? హైపోథైరాయిడిజం (తగినంత హార్మోన్లను ఉత్పత్తి చేయడంలో విఫలమయ్యే పనికిరాని థైరాయిడ్ గ్రంధి) అత్యంత సాధారణ థైరాయిడ్ వ్యాధి, ఇది తరచుగా పిల్లలు మరియు కౌమారదశలో సంభవిస్తుంది. పిల్లలలో హైపోథైరాయిడిజం పుట్టినప్పుడు లేదా తరువాత అభివృద్ధి చెందుతుంది. ఇది గ్రంధిలోనే సమస్యలు లేదా పిట్యూటరీ లేదా హైపోథాలమిక్ వ్యాధి ద్వారా సంభవించవచ్చు.

కారణాలు యువకులకు థైరాయిడ్ సమస్యలు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. అవి తరచుగా గుర్తించబడక ప్రమాదకర పరిస్థితిని సృష్టిస్తున్నాయి. ఇవి తరచుగా ప్రధాన కారణాలు. నెలలు నిండకుండా జన్మించిన, తక్కువ బరువుతో పుట్టిన లేదా డౌన్ సింద్రోమ్ ఉన్న పిల్లలకు థైరాయిడ్ రుగ్మతలు వచ్చే అవకాశం ఉంది.



కొన్నిసార్లు, తల్లి యొక్క స్వయం ప్రతిరక్షక వ్యాధులు శిశువులో హైపోథైరాయిడిజానికి కారణం కావచ్చు. పుట్టినప్పుడు పిల్లల్లో థైరాయిడ్ సమస్యలకు ఇవే ప్రధాన కారణాలు. అయితే ఆ తర్వాత వయసు పెరిగే కొద్దీ ఇవి తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఆటో ఇమ్యూన్ వ్యాధులు హషిమోటోస్ థైరాయిడిటిస్ మరియు అట్రోఫిక్ థైరాయిడిటిస్ అనేవి స్వయం ప్రతిరక్షక వ్యాధులు, ఇందులో శరీరంలోని ప్రతిరోధకాలు థైరాయిడ్ గ్రంధిపై దాడి చేసి నాశనం చేస్తాయి. ఇది థైరాయిడ్ గ్రంధి పనితీరును దెబ్బ తీస్తుంది. ఇది తరచుగా యుక్తవయస్సులో హైపోథైరాయిడిజానికి మిమ్మల్ని ముందడుగు వేస్తుంది. గ్రేవ్స్ వ్యాధి కూడా టీనేజర్లలో హైపర్ థైరాయిడిజమ్‌కు కారణమయ్యే ఆటో ఇమ్యూన్ వ్యాధి. ఇది తరచుగా మీ కోసం మరిన్ని సవాళ్లను కూడా సృష్టిస్తుంది.

స్వయం ప్రతిరక్షక శక్తి వారసత్వంగా వచ్చిన ఆటో ఇమ్యూన్ వ్యాధులతో పిల్లలు దీనిని అభివృద్ధి చేసే అవకాశం ఉంది. అయితే ఇది అబ్బాయిల కంటే అమ్మాయిల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. ఇది కాకుండా, మీరు మీ ఆహారంపై కూడా చాలా శ్రద్ధ వహించాలి. మీ పిల్లల అయోడిన్ అవసరాలు తీర్చబడకపోతే, థైరాయిడ్ గ్రంధి సరిగ్గా పని చేయకపోవచ్చు, ఇది హైపో థైరాయిడిజంకు కారణమవుతుంది.

థైరాయిడ్ లక్షణాలు యుక్తవయసులో థైరాయిడ్ సమస్యల లక్షణాలను చాలా వరకు అర్థం చేసుకోవాలి మరియు తదనుగుణంగా చికిత్స చేయాలి. యుక్తవయస్సులో పిల్లలకు థైరాయిడ్ సమస్య ఉందో లేదో తెలుసుకోవడానికి ఈ క్రింది లక్షణాలను గమనించాలి. హైపోథైరాయిడిజం, నెమ్మది పెరుగుదల, ఎత్తు లేకపోవడం, యుక్తవయస్సు ఆలస్యం, పెళుసుగా మరియు పొడి జుట్టు, అలసట, గద్గద స్వరం, పొడి బారిన చర్మం, ఉపేక్ష, బరువు పెరుగుట, మాట్లాడడంలో ఇబ్బంది, మలబద్ధకం, సక్రమంగా ఋతుస్రావం లి డిప్రెషన్, జుట్టు రాలడం గమనించాలి.

హైపర్ థైరాయిడిజం లక్షణాలు, థైరాయిడ్ గ్రంధి పెరుగుదల (గాయిటర్), వేగవంతమైన హృదయ స్పందన, విపరీతమైన చెమట, అలసట, బరువు తగ్గడం, వేళ్లలో వణుకు, అశాంతి, రుతుక్రమ రుగ్మతలు, మూత్రం మరియు ప్రేగు కదలికలు పెరగడం, పాఠశాలలో పేలవమైన ప్రదర్శన.

**వ్యాధి నిర్ధారణ:** మీ పిల్లల వైద్యుడు మెడ యొక్క శారీరక పరీక్షను నిర్వహిస్తారు మరియు మీ పిల్లలలో ఇతర ఆరోగ్య సమస్యలను తోసిపుచ్చడంలో సహాయపడతారు. అంతే కాకుండా రక్త పరీక్ష కూడా చేయించుకోవాలి. అయితే, ఏదైనా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. రోగనిర్ధారణ ఖచ్చితమైనదిగా చేయడమే తెలుసుకోవలసిన విషయం.

మీ పిల్లల వైద్యుడు మెడ యొక్క శారీరక పరీక్షను నిర్వహిస్తారు మరియు మీ పిల్లలలో ఇతర ఆరోగ్య సమస్యలను తోసిపుచ్చడంలో సహాయపడతారు. అంతే కాకుండా రక్త పరీక్ష కూడా చేయించుకోవాలి. అయితే, ఏదైనా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. రోగనిర్ధారణ ఖచ్చితమైనదిగా చేయడమే తెలుసుకోవలసిన విషయం.

# ఈ ఫుడ్ కాంబినేషన్ తింటే.. హెల్తీగా ఉంటారు..!



మన శరీరం యాక్టివ్‌గా, హెల్తీగా ఉండటానికి మనం తీసుకునే ఆహారం, డ్రింక్స్ విషయంలో శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మనం ఈ రోజు తీసుకునే ఆహారంపైనే .. ఫ్యూచర్‌లో మన ఆరోగ్యం ఆధార పడి ఉంటుంది. మన డైట్‌లో పోషకాహారం తీసుకోవడం చాలా అవసరం. వీటి ద్వారానే మన శరీర పనితీరుకు కావలసిన పోషకాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఫుడ్ కాంబినేషన్స్ తీసుకుంటే.. శరీరం వాటిలోని పోషకాలను ఎక్కువ శాతం గ్రహిస్తుంది. మన ఆరోగ్యానికి మేలు చేసే.. బెస్ట్ ఫుడ్ కాంబినేషన్స్ వివరిస్తూ ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో షేర్ చేశారు. కొన్ని ఫుడ్ కాంబినేషన్స్ వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందవని లవ్‌నీత్ బాత్రా అన్నారు. హెల్తీ కాంబినేషన్స్ మన శరీరం విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు బాగా గ్రహించుకునేలా సహాయపడతాయి. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి ఏ ఆహారం తీసుకోవాలో తెలుసుకోవాలంటే.

అరటి పండు, పెరుగు..

అరటిపండు, పెరుగు కలిపి తింటే.. ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. శరీరానికి అవసరమైన ప్రీబయోటిక్స్, ప్రోబయోటిక్స్ అందుతాయి. అరటిపండ్లలో లభించే పొటాషియం, పెరుగులో అధికంగా ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సహాయపడతాయి. అరటిపండ్లలో ఇన్యులిన్ ఉంటుంది, ఇది ఒక రకమైన ప్రీబయోటిక్.. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. పెరుగు తింటే.. శరీరానికి కాల్షియం గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. కాల్షియం ఎముకలను దృఢంగా ఉంచుతుంది.

**పుట్టగొడుగులు, నువ్వులు..**

పుట్టగొడుగలలో విటమిన్ D పుష్కలంగా ఉంటుంది, నువ్వులలో కాల్షియం అధికంగా ఉంటుంది. ఈ విటమిన్, మినరల్ కాంబినేషన్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. విటమిన్ డీ మీరు తీసుకునే ఆహారం, సప్లిమెంట్స్ నుంచి కాల్షియం ఎక్కువగా రిలీజ్ అయ్యేలా చూస్తుంది. ఈ కాబినేషన్ తీసుకుంటే.. పేగులు కాల్షియంను ఎక్కువగా గ్రహిస్తాయి.

**ఆకుకూరలు, నిమ్మ..**

ఆకుకూరల్లో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది, నిమ్మలో విటమిన్ సీ ఎక్కువగా దొరుకుతుంది. శరీరం నాన్-హీమ్ ఐరన్, మొక్కల ఆధారిత ఐరన్‌ను గ్రహించడానికి విటమిన్ సీ అవసరం. విటమిన్ సీ శరీరం గ్రహించుకునే విధంగా ఐరన్‌ను విచ్ఛిన్నం చేస్తుంది.

**ఆలివ్ ఆయిల్, పాలకూర..**

ఆలివ్ ఆయిల్‌లో హెల్తీ ఫ్యాట్స్ ఉంటాయి, పాలకూరలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటాయి. పాలకూర పోషకాలు స్టోర్ హౌస్ అని చాలా మందికి తెలుసు. అయితే పాలకూరలోని పోషకాలు శరీరం గ్రహించుకోవడానికి.. దానిలో కొంత ఆలివ్ ఆయిల్ యాడ్ చేయండి. ఇలా చేస్తే శరీరంలోని ఫొటోకెమికల్ శోషణ పెరుగుతుంది.

**బాదం, ఆరెంజ్..**

బాదంలో విటమిన్ A పుష్కలంగా ఉంటుంది, ఆరెంజ్‌లో విటమిన్ C మెండుగా ఉంటుంది. ఈ రెండు విటమిన్లు ఇమ్యూనిటీని పెంచుతాయి. ఈ డైట్‌లో ఈ కాంబినేషన్ యాడ్ చేసుకుంటే.. మీ చర్మంలో యాంటీఆక్సిడెంట్ అమ్యూనిషన్ సామర్థ్యం పెరుగుతుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. విటమిన్ A ఎర్ర రక్తకణాలు ఏర్పడటానికి సహాయపడతాయి. విటమిన్ సీ గాయలు త్వరగా తగ్గడానికి తోడ్పడతాయి.

## వింటర్ సీజన్ లో జామపండ్లు తప్పనిసరిగా ఎందుకు తినాలో తెలుసా?



యాపిల్ కంటే ఎక్కువ పోషకాలు కలిగిన పండు జామ పండు. ఒక జామ పండులో 9 యాపిల్స్‌తో సమానమైన పోషకాలు ఉంటాయి. రోజూ యాపిల్‌కు బదులు జామపండు తింటే శరీరం దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. జామ పండు లోపల మాత్రమే కాదు బయట కూడా చాలా రుచిగా ఉంటుంది మరియు ఇది అనేక ముఖ్యమైన ఆరోగ్య సమస్యలకు మంచిది. ప్రధానంగా యాపిల్ కంటే జామ చౌకగా ఉంటుంది.

కానీ చాలా మంది చలికాలంలో జామపండు తినకుండా ఉంటారు. దీనికి కారణం జామపండు తింటే జలుబు చేస్తుంది. అయితే జామ పండులో పీచు, విటమిన్ సి, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు.. వంటివి పుష్కలంగా ఉంటాయి కాబట్టి రోజూ ఒక్క జామ పండును చలికాలంలోనే కాదు.. ప్రస్తుతం చాలా మంది వేధిస్తున్న అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. చలికాలంలో రోజూ జామపండు తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు చూద్దాం.

మధుమేహాన్ని నివారిస్తుంది మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామ ఉత్తమ పండు. ఎందుకంటే జామలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అదనంగా, జామ పండులో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలు ఎల్లప్పుడూ నియంత్రణలో ఉండేలా చేస్తుంది.

ఒత్తిడిని దూరం చేస్తుంది మీరు ఎక్కువగా ఒత్తిడికి లోనవుతున్నారా? దీన్ని తగ్గించడానికి సులభమైన మరియు ఉత్తమమైన మార్గం కోసం చూస్తున్నారా? అయితే జామపండు తినండి. ఎందుకంటే జామలో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. ఇది కండరాల ఒత్తిడిని తగ్గిస్తుంది. కాబట్టి రోజూ జామ పండు తినడం ద్వారా మనస్సును ఒత్తిడి లేకుండా మరియు ప్రశాంతంగా ఉంచుకోవచ్చు.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది ప్రధానంగా జామ బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి బరువును అదుపులో ఉంచుతాయి మరియు థైరాయిడ్ జీవక్రియను నియంత్రించడంలో సహాయపడతాయి.

# రద్దు చేసిన పెన్షన్లను పునరుద్ధరించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం జివిఎంసి పరిధిలో సుమారు 14500 పెన్షన్లు రద్దు చేయడాని సిపిఎం విశాఖ జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుంది. వీటిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాము.

రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ విశాఖ మున్సిపాలిటిలో 8 జోన్ల పరిధిలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇస్తున్న పెన్షన్‌లో 1000 చ.గజాల ఇంటి విస్తీరణం దాటిందని, విద్యుత్ వినియోగం 300 యూనిట్లు వాడుతున్నారని కుటుంబ సభ్యులు జీఎస్‌టి కడుతున్నారని, కుటుంబ సభ్యులలో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ వర్కర్లుగా ఉన్న, నెలజీతం రూ.12000లు వస్తుందనే మొదలగు కారణాలు చెప్పి 14284 మందికు పెన్షన్లు రద్దు చేయడం దుర్మార్గం. ఒక పక్క నవరత్నాలు పేదలందరికి అందుబాటులో ఉన్నాయని, 100శాతం హామీలు అమలు చేసామని పెద్ద ఎత్తున ఊకదంపుడు ప్రచారం చేసుకుంటు మరోపక్క ఈవిధంగా తొలగించడం వృద్ధులు, వికలాంగులు, వింతంతువులకు అన్యాయం చేయడమే. ఎటువంటి ఆధారం లేని వీరికి పెన్షన్ అనేది జీవితానికి ఓ భద్రతగా ఉండేది.

ప్రభుత్వం ఇప్పటికైన తమ విధానాలను మార్చుకొని రద్దు చేసిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాము. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో బాధితులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము.

# ప్రజా నాట్య మండలి సమీక్ష సమావేశం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో సుందరయ్య భవనంలో ప్రజానాట్యమండలి కన్వీనింగ్ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి రమణ ప్రముఖ కవి రచయిత గంటేడ గౌర్నాయుడు మాస్టారు ప్రజానాట్యమండలి కళాకారులు బి నారాయణస్వామి ఈ రామారావు పాల్గొన్నారు ఈ సందర్భం లిగాలి ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి రమణ మాట్లాడుతూ ప్రజల సమస్యల మీద నిరంతరం ప్రజానాట్యమండలి పనిచేస్తుందని సంక్రాంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో జానపద ఆటపాట కార్యక్రమాలు నిర్వహించి అంతరించిపోతున్న జానపద కళా రంగాలను ముందుకు తీసుకురావాలని అన్నారు విదేశీ హీన సంస్కృతి నుండి మన సాంప్రదాయ కలలను కళారూపాలను కాపాడుకుంటూ కళారూపాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈనెల రెండవ తేదీన వీధి నాటక ప్రయోక్త కళాతపస్వి సర్దార్ హస్మి వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగే కార్యక్రమాల్లో భాగంగా ఈ జిల్లాలో కూడా ఆయనకు నివారణ అర్పిస్తూ కళా ప్రదర్శనలు ప్రదర్శించాలని అన్నారు వీధి నాటికలను పోరాట ఆయుధంగా మలిచి ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై నాటకాలను తయారుచేసి ప్రదర్శించాలని సమావేశం నిర్ణయించింది అదేవిధంగా మన సాంప్రదాయ కలలను పరిరక్షించుకునే విధంగా రేపు సంక్రాంతి పండగ సందర్భంగా సాంస్కృతిక ఉత్సవాలను అన్ని మండలాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# వాల్మీకుల ను ఎస్టీ జాబితాలో చేర్చరాదు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం సాలపదం పంచాయతీకునేరు సంతలో శనివారం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బోయ్ వాల్మీకులను ఎస్టిలో చేకూర్చరాదు అంటూ వాటికి సంబంధించిన గోడపత్రికలుకునేరు సంతలో విడుదల చేసిన అనంతరం ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రసారాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘ నాయకులు మండంగి ప్రసాద్ బి దాలయ్య సిఐటియు నాయకులు కొల్లు సాంబమూర్తి మాట్లాడుతూ ఈరోజు కేంద్రంలో బిజెపి గానీ మన రాష్ట్రంలో అధికార పార్టీ వైఎస్ఆర్ పార్టీ గాని ప్రతిపక్ష టిడిపి పార్టీ గాని బోయ వాల్మీకిని ఎస్టీ లో చేర్చాలని నిర్ణయించిన ఈ మూడు పార్టీలు ఈరోజు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ఉపన్యాసాలు ఇవ్వడం పచ్చి అవకాశవాదమని ఇలాంటి సందర్భంలో ఈ మూడు పార్టీలు గిరిజనులు చేసిన ద్రోహాన్ని ఇప్పటికైనా గిరిజన ప్రజలు పసిగట్టి ఈ వాస్తవం గుర్తించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున మోసపోతారని కావున ఇలాంటి సందర్భంలో జీవో నెంబర్ 52ను ను రద్దు చేయాలని జీవో నెంబర్ 3 ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అలాగే నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ గ్రామాల్లో చేర్చాలని ఈ విధంగా గిరిజన ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని తప్ప ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల చట్టాలను పగడ్బందీగా అమలు చేయకుండా ఈరోజు ఉన్నాయని అలాగే రిజర్వేషన్లు కూడా రాబోయే తరానికి అందని ద్రాక్షగా ఉండే పరిస్థితి ఉందని కావున ఇలాంటి సందర్భంలో గిరిజన ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని చట్టాలను పగడబందీగా అమలు చేయాలని జీవో నెంబర్ 52 రద్దు చేయాలని జీవో నెంబర్ మూడును అమలు చేసి అన్ని విధాల గిరిజన ప్రజలను ఆదుకోవాలి తప్ప బాయ్ వాల్మీకిని ఎస్టిలో చేర్చి గిరిజనులకు నష్టాన్ని చేకూర్చకూడదని కోరుతూ వాటికి సంబంధించిన గోడపత్రికలతో పార్వతిపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కూనేరు సంతలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో బోయ వాల్మీకులను ఎస్టీలో చేర్చరాదు అని కోరుతూ వాటికి సంబంధించిన గోడ పత్రికలు సంతలో విడుదల అనంతరం ప్రసారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం రాము లక్ష్మణరావు చిన్నారావు సుబ్బారావు వెంకట్రావు పాల్గొన్నారు.

# వస్తు, సేవా లోపాలపై ప్రశ్నించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వస్తు, సేవా లోపాలపై ప్రశ్నించాలని తూనికలు, కొలతల శాఖ సహాయ నియంత్రకులు (ఏసీ) పి.వి.రంగారెడ్డి తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 'తూనికల్లో తేడాలు- కొలతల్లో మోసాలు- వినియోగదారుల రక్షణ చట్టం'పై ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు విక్రయించడం, తూకాల్లో అరిగిపోయిన రాళ్లను వినియోగించడం, డిజిటల్ తూనిక యంత్రాల్లో తప్పుగా నమోదు చేయడం, నికర బరువుకన్నా తక్కువ ఉండడం మొదలగు అక్రమాలపై విద్యార్థులు తూనికలు, కొలతల శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్యాకేజీ వస్తువులపై తయారీదారు పూర్తి వివరాలు తప్పనిసరిగా ఉండాలని, వస్తువుల కొనుగోళ్ల సమయంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాగుందను 'కొంటే' కొంతమంది వర్తకులు దోచేస్తారన్నారు. వినియోగదారుల హక్కులపై అవగాహన లేక ప్రజలు మోసపోతున్నారన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా ఎలక్ట్రానిక్ ప్యాకేజీ ఉత్పత్తుల లేబుళ్ల మీద తప్పనిసరిగా ప్రకటించాల్సిన వివరాలను అందించాలన్నారు. ప్యాకేజ్ లేబుల్ మీద ఖచ్చితంగా గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ), ఫోన్ నంబర్, ఇ-మెయిల్ చిరునామా మొదలగు వివరాలు ఉండాలన్నారు. లీగల్ మెట్రాలజీ ప్యాకేజీ కమోడిటీస్ నిబంధన-2 (బి, డి) ప్రకారం డిజిటల్, ఎలక్ట్రానిల్ నెట్వర్కు ద్వారా జరుగు వస్తువుల సేవలు, అమ్మకాలు, కొనుగోళ్ల ఈ-కామర్స్ సేవలు వినియోగదారుల చట్ట పరి

ధిలోకి వస్తాయన్నారు. వినియోగదారుల కమిషన్లలో కేసులు నమోదుకు న్యాయవాది అక్కర లేదని ఏసీ రంగారెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో వినియోగదారుల హక్కుల రక్షణపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం ప్రాధాన్యత, వినియోగదారుల కమిషన్ల తీర్పులపై ఆయన సమగ్రంగా వివరించారు. సభ్యాధ్యక్షులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఐ.వి.ఎస్.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం ద్వారా మోసపోయిన వినియోగదారులు సత్వర న్యాయం, నష్టపరిహారం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కన్సూమర్ రైట్స్ సేఫ్‌గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తూనికలు, కొలతల్లో ఏ విధంగా మోసాలు జరుగుతాయో ప్రదర్శన ద్వారా రంగారెడ్డి వివరించారు.

# ఘనంగా ప్రారంభమైన కుంచా వారి శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ కుంచా వారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఆలయ కమిటీఅమ్మవారి ఆలయాన్ని ప్రత్యేక అలంకరణ చేసి అర్చకులు చే కుంకుమ పూజలునిర్వహించారు. వేకువజాము నుండి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి నీ మాజీ మంత్రి విశాఖ ఉత్తర శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రివర్యులు వైసిపి పార్టీ ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు, వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడీ రత్నాకర్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ, కార్పొరేటర్లు. కొణతాల నీలిమ భాస్కర్, పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, మందపాటి సునీత జానకిరామరాజు, డాక్టర్ రామ్మూర్తి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, దర్శించుకున్నారు. ఈ సందర్భంగాకమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో

ఉత్సవ కమిటీ చైర్మన్ పాండురంగ సత్యారావు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు. కోరుకొండ సాంబశివరావు, పాలూరి శ్రీనివాసరావు, అబ్బులు, కొమ్మోజి రామకృష్ణ, ధవలేశ్వరం రాంబాబు, వానపల్లి ఈశ్వరరావు, బండి జగదీష్, కుంచా అది బాబు, కుంచా నందు, కుంచా చిట్టిబాబు, కుంచా చిన్ను, కుంచాదివాకర్,కుంచా సందీప్, ప్రసాద్, కమిటీ సభ్యులు తదిరులు పాల్గొన్నారు. ఉత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంతంలో భారీ ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నిర్వాహకులు గౌరీ పరమేశ్వరులను రథంపై ఏర్పాటు చేసి పురవీధులలో ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆలయ ప్రాంతమంతా విద్యుత్ దీపాల అలంకరణ, భారీ విద్యుత్ కటౌట్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది

# ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య నరసింహారావు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కామర్స్.మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు ఏ.నరసింహారావు నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను నరసింహారావు స్వీకరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత పాల్గొన్నారు. అనంతరం ఆచార్య నరసింహారావు ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలను చేపట్టారు. గతంలో ఆచార్య నరసింహారావు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు.



# ఉభయగోదావరి జిల్లాల్లో అత్యధిక బయాప్సీలు చేయడం అభినందనీయం

## హైదరాబాద్ అపోలో హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డా.ఏ.రవీంద్రబాబు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కిడ్నీ వ్యాధి గురించి తెలుసుకునేందుకు పరీక్ష చేసే విధానమైన కిడ్నీ బయాప్సీలను ఉభయగోదావరి జిల్లాల్లో రాజమండ్రి రవిచైతన్య కిడ్నీ & చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అత్యధికంగా చేయడం అభినందనీయమని హైదరాబాద్ అపోలో హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ మరియు రీనల్ పెథాలజిస్ట్ విభాగాధిపతి డాక్టర్ అన్నం రవీంద్రబాబు పేర్కొన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఇప్పటివరకు 750 బయాప్సీలు చేసినందుకు గాను రవిచైతన్య కిడ్నీ & చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు ప్రముఖ నెప్రాలజిస్ట్ డాక్టర్ వై.రవిశంకర్ మరియు డాక్టర్ కె.లక్ష్మీ చైతన్యలకు హైదరాబాద్ అపోలో హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అన్నం రవీంద్రబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. కిడ్నీ వ్యాధి బారిన పడిన పేద రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని డాక్టర్ వై.రవిశంకర్ తెలియజేశారు.

# ప్లాటినమ్ ఇవారా నుంచి అద్భుతమైన ఆభరణాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో ఆనందంగా గడిపేందుకు సమయం ఆసన్నమైంది. పండుగ మరియు పార్టీ సీజన్ తనతో పాటుగా హాజరయ్యేందుకు ప్రత్యేక పండుగలు మరియు సమావేశాలు తీసుకువస్తుంది. ప్రతి సందర్భానికీ తగిన వస్త్రాలను ఎంచుకోవడం కష్టమైన అంశం కావొచ్చు కానీ, మీ లుక్‌లో కేంద్రీకృతంగా మీ ఆభరణాలను, మరీ ముఖ్యంగా ప్లాటినమ్ ఇవారా కలెక్షన్ నుంచి అత్యద్భుతమైన ఆభరణాలను ఎంచుకుంటే మీ లుక్‌ను అందంగా తీర్చిదిద్దుకోవడం మరింత సులభమవుతుంది.

ఈ కలెక్షన్‌లో విస్తృతశ్రేణి డిజైన్లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన నెక్లెస్‌లు, ఆకట్టుకునే మణికట్టు ఆభరణాలు మొదలు సంక్లిష్టమైన డిజైన్లతో కూడిన చెవి రింగులు మరియు సొగసైన రింగ్‌లు వరకూ అనేక రకాల డిజైన్లు ఉన్నాయి. సున్నితమైనప్పటికీ సౌకర్యవంతమైన రూపాలలో, వినూత్నమై వజ్రాలతో కలిపి తయారుచేసిన ఈ ఆభరణాలు మీ వస్త్రాలకు అత్యుత్తమంగా కాంప్లిమెంట్ చేసేలా ఉంటాయి ప్లాటినమ్ యొక్క మన్నిక, బలం కారణంగా కాలం గడిచినా ఈ వైట్ మెటల్ తన ప్రకాశం కోల్పోదు. అది కాలాతీత ఆభరణాల డిజైన్‌గా నిలిచేందుకు తోడ్పడుతుంది.

**ప్లాటినమ్ డేస్ ఆఫ్ లవ్ అత్యద్భుతమైన బ్యాండ్స్**

అపురూపమైనది ప్రేమ. ప్రతిరోజూ ఒకరిపై ఒకరు ఆ ప్రేమను వ్యక్తీకరిస్తూ లక్షలాది అంశాలను చేసేలా స్ఫూర్తినందించేది ఆ ప్రేమ. కపుల్స్ ప్రేమకు కట్టుబడిన వేళ, వారు ఒకరికొకరు అత్యంత ఆప్తమిత్రులు, సలహాదారులు, భాగస్వాములుగా ఉంటారు. తాము పంచుకునే అరుదైన ప్రేమలో ఎల్లప్పుడూ అవసరమైన శక్తినీ పొందుతారు. మీ భాగస్వామి కోసం ఉత్సాహం కలిగించడం, అభిమాన కళాకారుడి పాటలను వినడం, అతి పెద్ద సవాళ్లను జంటగా ఎదుర్కోవడం లేదా చిలిపి సంఘటనల పట్ల ఒకరినొకరు నవ్వుకోవడం, ప్రేమకు సంబంధించి ఈ అతి సూక్ష్మ అంశాలు కూడా బలమైన బంధానికి పునాదిగా నిలుస్తాయి. అత్యంత అరుదైన ప్రేమను వేడుక చేసుకోవడానికి అత్యంత అరుదైన లోహం అర్హమైనది. ఆ అరుదైన లోహం ప్లాటినమ్.



# కల్యాణమస్తుకు ధరఖాస్తు చేసుకోండి

**విజయనగరం:** రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన వైఎస్ఆర్ కల్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకాలకు అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. శనివారం జరిగిన జెడ్పి బడ్జెట్ సమావేశానంతరం, కల్యాణమస్తు, షాదీతోఫా, పింఛన్ల పంపిణీపై చర్చించారు.




ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాలు కొత్తగా వివాహం చేసుకున్న పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ పథకాలపై విస్తృత ప్రచారం చేసి, అర్హులందరికీ అందేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని కోరారు. సచివాలయాల్లోనే ఈ పథకాలకు దరఖాస్తు చేయించాలని సూచించారు. అవ్వాతాతలకు, వితంతువులకు, వికలాంగులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఇస్తున్న నూతన సంవత్సర కానుకగా, వచ్చే జనవరి నుంచి పింఛన్ రూ.2,750కి పెరుగుతుందని చెప్పారు. ఈ శుభ సందర్భంగా పింఛన్ వారోత్సవాలను ప్రతీ గ్రామంలో ఘనంగా నిర్వహించాలని ఛైర్మన్ కోరారు.

డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ, కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాల గురించి, దరఖాస్తు చేసే విధానం, అర్హతలను వివరించారు. ఈ ఏడాది అక్టోబరు1 నుంచి జరిగిన వివాహాలకు ఈ పథకాలు వర్తిస్తాయని చెప్పారు. కల్యాణ మస్తు పథకానికి ఎస్సి, ఎస్టి, బిసి, వికలాంగులు, నిర్మాణ కార్మికులు, షాదీ తోఫా పథకానికి ముస్లింలు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఎస్సి, ఎస్టిలకు రూ.లక్ష, కులాంతర వివాహం చేసుకున్న ఎస్సి ఎస్టిలకు రూ.లక్షా, 20వేలు, బిసిలకు రూ.50వేలు, కులాంతర వివాహం చేసుకున్న బిసిలకు రూ.75వేలు, ముస్లింలకు రూ.లక్ష, వికలాంగులకు రూ.లక్షా, 50వేలు, నిర్మాణ కార్మికులకు రూ.40వేలు నగదు ప్రోత్సాహకం లభిస్తుందని చెప్పారు. వచ్చిన ధరఖాస్తులను బట్టి, సంవత్సరంలో నాలుగు సార్లు నగదు విడుదల చేయడం జరుగుతుందన్నారు. వివాహం అయ్యే నాటికి వరుడికి 21 సంవత్సరాలు, వధువుకు 18 సంవత్సరాలు నిండి ఉండాలని, ఇద్దరూ పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలని స్పష్టం చేశారు. మొదటి వివాహానికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, భర్త చనిపోయిన స్త్రీ రెండో వివాహం చేసుకున్నప్పుడు కూడా పథకం వర్తిస్తుందని తెలిపారు. నెలవారీ కుటుంబ ఆదాయం గ్రామాల్లో రూ.10వేలు, పట్టణాల్లో రూ.12వేలకు మించకూడదని, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి లేదా ప్రభుత్వ పింఛన్ దారుడు అయి ఉండకూడదని, 3 ఎకరాల పల్లం లేదా 10 ఎకరాల మెట్ట భూమి, రెండూ కలిపి మొత్తం 10 ఎకరాల భూమికి మించి ఉండకూడదని వివరించారు. ఆ కుటుంబానికి నాలుగు చక్రాల వాహనం ఉండకూడదని, ఆటోలు, టేక్సీలు, ట్రాక్టర్లకు మినహాయింపు ఉందని తెలిపారు. దీనికి అవసరమైన వివాహ ధృవీకరణ పత్రాలు, పథకానికి సంబంధించిన ఇతర వివరాలు, అర్హతలు, ధరఖాస్తు చేసే విధానం, గ్రామ, వార్డు సచివాలయాల్లో లభిస్తాయని తెలిపారు. వివాహం అయిన 60 రోజుల్లోపల ఈ పథకానికి దరఖాస్తు చేయాలని పిడి కల్యాణ చక్రవర్తి సూచించారు.

# రూ.460 కోట్లతో రైల్వే మూడవ లైను

పార్వతీపురం, (విశాఖ సమాచారం ) : విజయనగరం - టిట్లఘర్ మధ్య నిర్మిస్తున్న రైల్వే మూడవ లైను ప్రాజెక్టులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలో రూ.460 కోట్ల పనులను చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మూడవ లైను రైల్వే పనులను ఆర్వి ఎన్ఎల్ సహాయ జనరల్ మేనేజర్ సిహెచ్.విష్ణుమూర్తి తో కలిసి జిల్లా కలెక్టర్ సీతానగరం నుండి కొమరాడ మండలం విక్రం పురం, కోటిపాం, పార్వతీపురం బెలగామ్ రైల్వే స్టేషన్ వరకు శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ లైన్ నిర్మాణంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలో 44 కిలోమీటర్ల మేర మూడవ లైను వస్తుందని పేర్కొన్నారు. పార్వతీపురం రైల్వే స్టేషన్ ఫ్రంట్ ఎలివేషన్ స్థానిక సంస్కృతి సంప్రదాయాలు పరిగణలోకి తీసుకొని చేపట్టాలని సూచించారు. జిల్లా కేంద్రంలో అన్ని హంగులతో రైల్వే స్టేషన్ చూడ ముచ్చటగా ఉండాలని ఆయన సూచించారు. మూడవ లైను పనులు రావడం వలన మరికొన్ని పాసింజర్ లు, ఎక్స్ప్రెస్ ట్రైన్లు వచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. తద్వారా జిల్లాకు రైల్వే కనెక్టివిటీ బాగా పెరుగుతుందని, ఒడిశా, ఛత్తీస్ ఘడ్ ప్రాంతాలతో పాటు విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో ప్రయాణీకులు రైలు ప్రయాణాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.



సీతానగరం రైల్వే స్టేషన్ పనులు ఫిబ్రవరి నాటికి పూర్తి చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారని, పార్వతిపురం రైల్వే స్టేషన్ ఎలివేషన్ పనులు వచ్చే ఐదు నెలల్లో పూర్తి కాగలవని చెప్పారు. 2023 జూన్ నాటికి పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులో రాగలదని ఆయన పేర్కొన్నారు.ఆర్ వి ఎన్ ఎల్ సహాయ జనరల్ మేనేజర్ సిహెచ్. విష్ణుమూర్తి మాట్లాడుతూ మూడవ లైను రైల్వే పనులు పక్కా ప్రణాళికతో చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పనులను మన్యం జిల్లాలో చేపట్టకు జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాయని ఆయన చెప్పారు.విజయనగరం - టిట్లఘర్ మధ్య నిర్మిస్తున్న రైల్వే మూడవ లైను పనులను 265 కిలో మీటర్లు మేర రూ.2335.68 కోట్లతో చేపట్టడం జరుగుతోంది. పార్వతీపురం మన్యం జిల్లాలో 44 కిలో మీటర్లు చేపడుతున్నారు. ఇందులో మేజర్ మూడు బ్రిడ్జిలు, ఆరు ఆర్.యు.బిలు, 135 మైనర్ బ్రిడ్జిలు నిర్మాణం జరుగుతుంది. పార్వతీపురం మన్యం జిల్లాలో కూనేరు నుండి సీతానగరం వరకు పనులు చేపడు తుందని అన్నారు. పార్వతీపురంలో అద నపు కాలినడక వంతెన, బుకింగ్ కార్యా లయం, కూనేరు, గుమడ, పార్వతీపుం, సీతానగరం లలో మెరుగైన సౌకర్యాలతో కొత్త స్టేషన్ భవనాలు, రానున్నాయి

ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డిజిఎం ఇ.వి. గురునాధరావు, తాహాసి ల్దార్లు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతుల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం డోకిశీల గ్రామపంచాయతీలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రైతులను సత్కరించిన జనసేన మండల అధ్యక్షురాలు ఆగూరు మణి, జనసేన పార్టీ నాయకులు రాజాన బాలు జనసేన రైతుభరోసా యాత్ర ద్వారా పవన్ కళ్యాణ్ చేసే సేవలను రైతులకు వివరించారు.జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవంను పురస్కరించుకొని, పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డోకిశీల, బాలగుడబ గ్రామ పంచాయతీలో జనసేన మండల అధ్యక్షురాలు ఆగూరు మణి, జనసేన నాయకులు రాజాన బాలు డోకిశీల గ్రామపంచాయతీ జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థినాసిక దిలీప్ కుమార్ రైతు దినోత్సవవేడుకలనునిర్వహించారు.కార్యక్ర మాన్ని ఉద్దేశించి రైతులతో ముందుగా జనసేనపార్టీ మండల అధ్యక్షురాలు ఆగూరు మణి మాట్లాడుతూ జనసేన అదినేత పవన్ కళ్యాణ్ తన బంగారు జీవితాన్ని మన బడుగు, బలహీన,అణగారిన వర్గాల కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, రాష్ట్రంలో రైతుల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ప్రభుత్వం చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు ఇస్తామన్న నష్టపరిహారం ఇవ్వట్లేదని,రైతులకు సరియైన గిట్టుబాటు ధర ఇవ్వట్లేదని,ఎరువులువిత్తనాలు రైతులకు సరియైన సమయంలో ఇవ్వడంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం విఫలమైందని,కనీసం పంటపొలాలకు ఇస్తామన్న ఉచిత విద్యుత్ కూడా అందించలేక పోతున్నారని,రైతు లేనిదే ప్రభుత్వం లేదని ప్రగద్భాలు పలికే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అన్ని కొనాల్లోను విఫలమైందని అన్నారు.రాష్ట్రంలో రైతు భరోసా యాత్ర పేరుతో చనిపోయిన కౌలు రైతు కుటుంబాలను పరామర్శించి, ప్రతీ ఒక్క కుటుంబానికి లక్ష రూపాయల చప్పున ఇస్తూ,ఆ కుటుంబంలో ఉన్న పిల్లల భవిష్యత్ కోసం, చదువులకోసం ప్రత్యేకమైన నిధిని కూడా పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారని, పవన్ కళ్యాణ్ రైతులకోసం చేస్తున్న పలు సేవలను వివరించారు.




లిజనసేన పార్టీ నాయకులు రాజాన బాలు మాట్లాడుతూ రైతే రాజు రైతే దేశానికి వెన్నుముక రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, అటువంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు, పవన్ కళ్యాణ్ తన సొంత కష్టార్జితాన్ని రైతులకు సహాయం చేస్తున్న ఆపద్భాదవుడు గొప్ప మంచి మనసున్న వ్యక్తిత్వం కలిగిన దేవుడు అని కొనియాడారు.అనంతరం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతన్నలకు ,మహిళా రైతులకు జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగూరు మణి జనసేన పార్టీ నాయకులు రాజానబాలు,బోనెల గోవిందమ్మ, ఖాతా విశ్వేశ్వరరావు గుంట్రేడ్డీ గౌరీ శంకర్, చిట్లు గణేశ్వర, కర్రీ మనీ,రాజు,వినోద్,తేజ,సంతోష్, మణి కంఠ,అవినాష్ బలుసు రవీంద్ర, అబల సింగ్ కృపారావు, పెంట వెంకటరమణ, కొరివి చంద్రశేఖర్, దలై వెంకటేష్, దుర్గ , ప్రదీప్, అశోక్, శేఖర్, సుధీర్, తిరుపతి, గంగాధర్, వంశీ, పవన్, రాంబాబు, సాయి, బలరాం, కేశవ, మహేష్, శివ లు రైతులకు శాలువాలుతో సత్కరించారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** అంగరంగ వైభవంగా కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం ఎర్పాటు చేశారు. అఖిల భారత గోవింద మాల ప్రచార చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాల గౌరీ ఫంక్షన్ హాల్ లో గోవింద గురుస్వాములు సీనియర్ న్యాయవాది సుప్రీంకోర్టు బార్అసోసియేషన్ మెంబర్ అయిన వెంకట నాగేశ్వరరావు పెంటకోట మరియు వారి భక్తి బృందం శనివారం ఘనముగా ఏర్పాటు చేసి వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా చేపట్టారు. ఈ కళ్యాణం వెకుజము నుండి సుప్రభాత సేవతో మొదలై స్వామివారికి సుప్రభాత సేవ అర్చన తిరుమంజనం పల్లకి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపించారు. స్వామి వారు బ్రహ్మోత్సవాలు ఏ విధంగా అయితే తిరుగుతాయో అదే రీతిలో ఈ పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున భక్తులతో పాటు వార్డ్ కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు మరియు కార్పొరేటర్ దల్లి గోవిందు మరియు గౌరీ సేవా సంఘం ప్రెసిడెంట్ పవన్ కుమార్ మల్ల సూరిబాబుమరియు విల్లూరి శ్రీనివాసరావు , కేసు గోవిందరావు , న్యాయవాది పెంటకోట శంకర్రావు , వెంకట రామి రెడ్డి , మహేష్ ట్రస్ట్ సభ్యులు నితీష్ ,సాయి, జగన్, కృష్ణమూర్తి మరియు మహిళా భక్తులు దేవి , ఎర్నమ్మ, సాయి లక్ష్మి చందు ,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.







క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నేడు రక్షకుడు మీ కొరకు

ఆత్మనే ప్రభువైన పుట్టియున్నాడు. క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

రెవ॥ జి.ఎస్. సుందర్ సింగ్

డైరెక్టర్, జిపిహెచ్ చర్చ్ మినిస్ట్రీస్

మిషన్ సెంటర్, మెయిన్‌రోడ్డు, చోడవరం

సెల్: 98491 37327


# రిపబ్లిక్‌డే పరేడ్‌కు ఎంపికైన ఏయూ విద్యార్థులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి ఏయూకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు.ఆదిత్య కళాశాల నుంచి పి.రమ్య, ఏయూ ఫార్మశీ కళాశాల నుంచి జె.వాసు, స్వెసెస్ డిగ్రీ కళాశాల నుంచి వి.ఎస్.ఎన్ లక్ష్మణ్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం నుంచి రిపబ్లిక్ డే పరేడ్‌కు 10 మంది విద్యార్థులు ఎంపిక కాగా ఏయూ నుంచి 3 ఎంపికయ్యారు. వీరికి జనవరి 1 నుంచి జనవరి 31 నుంచి వరకు ప్రత్యేక శిక్షణ, రిపబ్లిక్‌డే పరేడ్‌లో పాల్గొనే అవకాశం అందిస్తారు. జాతీయ సేవా పథకం వలంటీర్ల మార్చ్‌పాస్ట్‌లో ఏయూ విద్యార్థులు పాల్గొంటారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర మంత్రులతో జరిగే వివిధ కార్యాక్రమాలలో పాల్గొనే అవకాశం విద్యార్థులకు కలుగుతుంది. వివిధ సాంస్కృతిక కార్యక్రామలలో వీరు భాగస్వాములవుతారు.

# జనవరి 3నాటికి ఓటర్ల జాబితా సిద్ధం కావాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనవరి 3 వ తేదీ నాటికి ఓటర్ల జాబితా సిద్ధం కావాలని ఓటర్ల జాబితా పరిశీలకులు పి.భాస్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్లు, మార్పులు చేర్పులు పూర్తి చేయాలన్నారు. క్షుణ్ణంగా పరిశీలించి సవరణలు చేయాలని, ఓటర్లకు నమ్మకం కలిగించేలా జాబితా సిద్ధం చేయాలన్నారు. బూత్ స్థాయి అధికారులు సమర్పించిన రికార్డులను తరిచి చూడాలన్నారు. ఓటర్లలో స్త్రీ పురుష నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి అన్ని పోలింగ్ కేంద్రాలలో రాష్ట్రస్థాయి నిష్పత్తికి దాదాపు సమానంగా ఉండాలన్నారు. కొత్తగా చేరిన ఓటర్లు, తొలగింపు చేయవలసిన ఓటర్లను గుర్తించిన తరువాత దామాషా పద్ధతిని పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో అనుమానం ఉన్నచోట్ల క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ 2023 జనవరి 1 నాటికి 18 సంవత్సరాల దాటిన కొత్త ఓటర్లు సుమారు 15 వేలు వచ్చారని, తొలగించవలసిన ఓట్లు సుమారు పదివేల వరకు ఉన్నాయన్నారు. ఫారం 7 క్లైములు 1208 కాగా 99 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. మృతి చెందిన ఓటర్లు, వలసపోయిన వారిని గుర్చి స్పష్టమైన ఆధారాలతో సరి చూసి తుది జాబితా తయారు చేస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి, జిల్లాలోని చోడవరం మాడుగుల అనకాపల్లి ఎలమంచిలి పాయకరావుపేట నర్సీపట్నం నియోజకవర్గాల ఎన్నికల అధికారులు ఆయా నియోజకవర్గాలలోని మండలాల తాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.